

7న సభను విజయవంతం చేయాలి

నార్నూర్, జనవరి 19(ఆంధ్రజ్యోతి): హైదరాబాద్‌లో వచ్చేనెల ఫిబ్రవరి 7న జరిగే 'వెయ్యి గొంతులు లక్ష డప్పులు' సభను విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు అర్రెపల్లి మల్లేష్ మాదిగ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని అన్నాబాహు సాటే విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం భారీ సంఖ్యలో మాదిగ ఉప కులాల నాయకులు ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఆయన ప్రత్యేక సమావేశంలో మాట్లాడుతూ షెడ్యూల్డ్ కులంలో ఉన్న అన్ని ఉప కులాలకు న్యాయం జరగాలంటే ఎస్సీ వర్గీకరణ జరగాలని ఈ సంఆదర్భంగా పేర్కొన్నారు.



● హస్నాపూర్ సమీపంలో గుంతలు పడ్డ రోడ్డు



● లింగోజి తండా ఎక్స్ రోడ్డు వద్ద చెడిపోయిన రహదారి



● హీరాపూర్ వద్ద రోడ్డుపై ప్రవహిస్తున్న మురికినీరు

గుంతల్లో ప్రయాణం.. నరకప్రాయం!


- జిల్లాలో పలుచోట్ల గుంతలమయంగా మారిన రహదారులు
- ఇటు వాహనదారులు, అటు ప్రయాణికులకు తప్పని తిప్పలు
- సరిహద్దుల్లోని ఆసిఫాబాద్ రోడ్డుపై ఎన్నో గుంతలు
- ఎనిమిది కిలోమీటర్ల రోడ్డుపై తరచుగా ప్రమాదాలు
- టెండర్లు పిలుస్తున్నా.. ముందుకు రాని కాంట్రాక్టర్లు
- సత్వర మరమ్మతు చర్యలు చేపట్టాలంటున్న ప్రజలు
- ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వంపై ఆదివాసీ, గిరిజనుల భారీ ఆశలు

ఉట్నూర్, జనవరి 19(ఆంధ్రజ్యోతి): సంక్షేమ కార్యక్రమాలు, అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడానికి ప్రభుత్వం వద్ద నిధులు కొరత లేదని ప్రకటిస్తున్నా.. మరోవైపు అభివృద్ధి పనులు చేపట్టడానికి కాంట్రాక్టర్లు ముందుకు రాకపోతుండడంతో ప్రజలకు కష్టాలు తప్పడం లేదు. జిల్లాలో పలు చోట్ల రహదారులు గుంతలమయంగా మారడంతో నరకప్రాయంగా ప్రయాణాలు సాగుతున్నాయని ప్రజలు అంటున్నారు. పాలకులు శ్రద్ధ చూపకపోవడం వల్ల ప్రతీరోజు గుంతలమయమైన రోడ్డుపై ప్రయాణం సాగిస్తూ అనారోగ్యాలకు గురవుతున్నామని ప్రజలు వాపోతున్నారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం వచ్చాక అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు మరింత అందుబాటులోకి వస్తాయని ప్రజలు భావిస్తుంటే.. ప్రభుత్వాలపై నమ్మకం లేక కాంట్రాక్టర్లు చేపట్టడానికి ముందుకు రావడం లేదంటున్నారు.

8కి.మీ. రోడ్డుపై ఎన్నో గుంతలు

ఆదిలాబాద్ జిల్లా సరిహద్దు నుంచి లింగోజి తండా వరకు ఉన్న ఎనిమిది కిలోమీటర్ల రోడ్డుపై ఎన్నో గుంతలు ఏర్పడ్డాయి. ఫలితంగా ప్రజలకు కష్టాలు తప్పడం లేదు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాను నాలుగు జిల్లాలుగా విభజించడంతో ఆదిలాబాద్ జిల్లాలోని ఉట్నూర్ మండలం లింగోజి తండా, తుకారాం ఎక్స్ రోడ్డు నుంచి ఆసిఫాబాద్ వైపు వెళ్లే ప్రధాన రహదారిపైన ఎనిమిది కిలోమీటర్ల మేర హనుమాన్ టెక్డి వరకు రోడ్డు అంతా గుంతలమయంగా మారింది. ప్రతీ నిత్యం వందలాది బస్సులు, లారీలు, కార్లు, జీపులు ద్విచక్ర వాహనాలు ఆసిఫాబాద్ జిల్లా కేంద్రం నుంచి ఆదిలాబాద్‌కు రాకపోకలు కొనసాగుతుంటాయి. ఇంతే కాకుండా ఈ ప్రాంతం నుంచి మహారాష్ట్రకు వెళ్లే రోడ్డు ఉండడంతో సిమెంట్ లారీలు, భారీ వాహనాలు సైతం ఈ రోడ్డు గుండా నడుస్తున్నాయి. అంతేకాకుండా గత రెండేళ్లుగా జైనూరు నుంచి ఉట్నూర్ ఎక్స్ రోడ్ వరకు రోడ్డుపై భారీగా గుంతలు ఏర్పడ్డాయి. ప్రభుత్వ ఉద్యోగులతో పాటు ప్రజలు వివిధ పనుల కోసం రాకపోకలు సాగిస్తుంటారు. రోడ్డుకు ఇరువైపులా ఎత్తు పల్లాలు ఉండడంతో ద్విచక్ర వాహనాలపై ఈ రోడ్డు గేండా వెళ్లే వారు ప్రమాదాలకు గురవుతున్నారు. అంతేకాకుండా పలువురు యువకులు ఇటీవల ద్విచక్ర వాహనాల వెళ్తుండగా జరిగిన ప్రమాదాల్లో పది మంది వరకు మత్యువాత పడ్డారు.

ముందుకు రాని కాంట్రాక్టర్లు!!



ఉట్నూర్ మండలంలోని లింగోజి తండా నుంచి హనుమాన్ టెక్డి వరకు ఉన్న ఎనిమిది కిలో మీటర్ల రోడ్డు మరమ్మతుల కోసం ప్రభుత్వం రూ2.50 కోట్లు మంజూరు చేసి టెండర్లు పిలిచినప్పటికీ కాంట్రాక్టర్లు ముందుకు రావడం లేదని రోడ్డు

(తరువాయి 6వ పేజీలో...)

ప్రమాదాల నివారణకు మరమ్మతులు అవసరం

: కాటం రమేష్, బీఆర్ఎస్ జిల్లా నాయకులు



రాష్ట్ర ప్రభుత్వం రోడ్డు ప్రమాదాల నివారణ మాస ఉత్సవాలు నిర్వహించడం కాకుండా.. రోడ్లకు మరమ్మతులు చేపడితే ప్రమాదాలను కొంత మేర అయినా నివారించవచ్చు. జిల్లాలో పలు చోట్ల గత కొన్నేళ్లుగా రహదారులకు మరమ్మతులు చేయకపోవడంతోనే తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయి.

ఆసిఫాబాద్ రహదారిపై నిత్యం వందలాది వాహనాల రాకపోకలు

: రాథోడ్ రితేష్, బీజేపీ రాష్ట్ర నాయకులు, ఉట్నూర్



లింగోజి తండా ఎక్స్ రోడ్డు నుంచి ఆసిఫాబాద్ జిల్లా వైపు వెళ్లే రహదారికి మరమ్మతులు చేపట్టాల్సిన అవసరం ఉంది. ప్రతీనిత్యం వందలాది వాహనాలు ఈ రోడ్డు గుండా నడుస్తున్నా.. ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేకపోవడంతో మరమ్మతులు జరగడం లేదు. గత ప్రభుత్వంలో నిధులు విడుదల కాక ఇబ్బందులు పడ్డ కాంట్రాక్టర్లు.. ప్రస్తుతం ప్రజాపాలన కొనసాగిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వంలో కూడా ఇబ్బందులు పడతున్నారు. ప్రభుత్వం వెంటనే టెండర్లు పిలిచి ఆసిఫాబాద్ రోడ్డుకు మరమ్మతులు చేపట్టాలి.



ఎమ్మెల్యేకు ఆహ్వాన పత్రికను అందజేస్తున్న గ్రామస్థులు

'పూలాజీబాబా ఆలయ వార్షికోత్సవానికి హాజరు కావాలి'

నేరడిగొండ, జనవరి 19(ఆంధ్రజ్యోతి): పూలాజీ బాబా ఆలయ 22వ వార్షికోత్సవానికి హాజరు కావాలని ఎమ్మెల్యే అనిల్ జాదవ్‌కు వాగ్దారి గ్రామస్థులు ఆహ్వాన పత్రికను అందజేశారు. మండల కేంద్రంలో గల ఎమ్మెల్యే నివాసంలో ఆదివారం వాగ్దారివాసులు మర్యాదపూర్వకంగా కలిశారు. గ్రామంలో ఈనెల 20, 21న జరిగే పూలాజీబాబా ఆలయ 22వ వార్షికోత్సవానికి హాజరు కావాలని ఆహ్వానించారు. అనంతరం ఆదిలాబాద్ దుర్గామాత ఆలయ ప్రధాన అర్చకులు కిషన్ మహరాజ్, ఎమ్మెల్యే అనిల్ జాదవ్‌ను ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. దుర్గామాత ఆలయ విశిష్టతను ఎమ్మెల్యేకు కిషన్‌మహరాజ్ వివరించారు. కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, తదితరులు ఉన్నారు.

అడెల్లి ఆలయాన్ని దర్శించుకున్న ఆడె

నేరడిగొండ, జనవరి 19(ఆంధ్రజ్యోతి): నిర్మల్ జిల్లా సారంగాపూర్ మండలంలోని అడెల్లి గ్రామంలో కొలువు దీరిన అడెల్లి పోచమ్మ ఆలయాన్ని ఆదివారం బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జి ఆడె గజేందర్ దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆలయాలను దర్శించుకోవడం వల్ల ఆధ్యాత్మిక చింతన అలవడుతుందన్నారు. ఆయన వెంట వివిధ మండలాల నాయకులు ఉన్నారు.

27న గ్రామీణ పేదల సంఘం ధర్నా

ఉట్నూర్, జనవరి 19(ఆంధ్రజ్యోతి): జిల్లాలోని గ్రామీణ ప్రాంతాల్లో నెలకొన్న భూమి, ఇతర సమస్యలు పరిష్కరించాలని ఈనెల 27న తలపెట్టిన ఐటీడీఏ ముందు ధర్నాను విజయవంతం చేయాలని గ్రామీణ పేదల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు నేతవత్ రాందాస్ కోరారు. ఆదివారం మం డల కేంద్రంలోని ప్రెస్ భవన్‌లో ధర్నా కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రజలకు ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చాలనిరైతులకు 2 లక్షలు రుణ మాఫీ చేయాలని, అటవీ భూములకు హక్కు పత్రాలు ఇవ్వాలని ఆయన ఈ సందర్భంగా పేర్కొన్నారు.

ఈ నెల 21 నుంచి 24 వరకు నిర్వహించే

గ్రామ సభలకు విస్తృత ఏర్పాట్లు

- అధికారులతో గూగుల్ మీట్ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాజర్షిషా
- అర్హులందరికీ రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్లు
- గ్రామసభలల్లో దరఖాస్తుల స్వీకరణ
- రేషన్ కార్డుల జారీ నిరంతర ప్రక్రియ
- పాల్గొన్న జిల్లా, మండల స్థాయి అధికారులు

మావల, జనవరి 19 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపడుతున్న రేషన్ కార్డులు, రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాల ఫీల్డ్‌వెరిఫికేషన్, గ్రామసభలపై ఆదివారం జిల్లా కలెక్టర్ రాజర్షిషా సంబంధిత అధికారులతో గూగుల్ మీట్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా పాలనాధికారి మాట్లాడుతూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆదేశాల మేరకు ఈనెల 21 నుంచి 24 వరకు నిర్వహించే గ్రామసభలకు విస్తృత ఏర్పాట్లు చేయాలని గతంలో నిర్వహించిన ప్రజపాలన గ్రామసభల మాదిరిగానే 21 నుంచి చేపట్టే గ్రామ సభలను నిర్వహించాలని, ప్రతీ రోజు ఒక గ్రామ పంచాయతీలో మాత్రమే గ్రామ సభలు నిర్వహించాలని, గ్రామ సభలకు హాజరయ్యే ప్రజలకు కనీస మౌలిక సదుపాయాలను కల్పించాలని కోరారు. ప్రభుత్వం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించే ఈ కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించాలన్నారు. సమస్యాత్మక ప్రాంతాలలో ముందస్తు జాగ్రత్తలు చేపట్టాలని కలెక్టర్ ఈ సందర్భంగా స్పష్టం చేశారు.



గ్రామసభలపై సంబంధిత అధికారుల సందేహాలను నివృత్తి చేస్తున్న కలెక్టర్

● **అర్హులైన ప్రతీ ఒక్కరికి రేషన్ కార్డులు**

అర్హులైన ప్రతీ ఒక్కరికి రేషన్ కార్డులు జారీ చేయడం జరుగుతుందని, అంతేకాకుండా రేషన్ కార్డుల జారీ, ఇందిరమ్మ ఇళ్ల పథకం నిరంతర ప్రక్రియ అని కలెక్టర్ అన్నారు. అలాగే చివరి లబ్ధిదారుల వరకు అందించడం జరుగుతుందని, ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని కలెక్టర్ రాజర్షిషా పేర్కొన్నారు. ఈ నెల 21 నుంచి 24వ తేదీ వరకు నిర్వహించే గ్రామ సభలలో వచ్చిన దరఖాస్తులను స్వీకరించడంతో పాటు ప్రజాపాలన లో వచ్చిన దరఖాస్తులను కూడా పరిశీలించడం జరుగుతుందని ప్రస్తుతం ప్రచారంలో ఉన్న రేషన్ కార్డుల లబ్ధిదారుల జాబిత కులగణన (సామాజిక) సర్వే ఆదారంగా తయారు చేసిందని ఇది తుది జాబితా కాదని పేర్కొన్నారు.

● **నాలుగు సంక్షేమ పథకాలకు శ్రీకారం**

రాష్ట్ర ప్రభుత్వం ఈ నెల 26వ తేదీ నుంచి ప్రతిష్ఠాత్మకంగా నాలుగు సంక్షేమ పథకాలకు శ్రీకారం చుట్టబోతుందని కలెక్టర్ తెలిపారు. కాగా, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్ల కోసం ఈ నెల 21 నుంచి 24వ తేది వరకు నిర్వహించే గ్రామ సభలలో దరఖాస్తులను ప్రజాపాలన సేవా కేంద్రాల ద్వారా కూడా కొత్త రేషన్ కార్డులకు లేదా కొత్త సభ్యుల చేర్పుల కోసం దరఖాస్తులు కూడా స్వీకరించడం జరుగుతుందని తెలిపారు. ఇప్పటికే, గతంలో జరిగిన ప్రజాపాలన సదస్సులలో స్వీకరించిన దరఖాస్తుల జాబితాలో అర్హులైన వారిని గుర్తించే ప్రక్రియ పురోగతిలో ఉందని తెలిపారు.

● **ఫీల్డ్ వెరిఫికేషన్ పూర్తి చేయాలి**

గ్రామసభలో కలెక్ట్ చేసేటప్పుడు హెడ్ ఆఫ్ ద ఫ్యామిలి నంబర్, పేర్లు, ఆధార్ నెంబర్, మొబైల్ నెంబర్ అడ్రస్ తీసుకోవాలి. ఎవరిదైనా పేర్లు మిస్ అయితే ప్రజాపాలన మీ సేవ కేంద్రాలలో దరఖాస్తులు చేసుకోవచ్చు. రేషన్ కార్డులకు సంబంధించి ప్రతిదీ రిజిష్టర్‌లో నమోదు చేయాలి. ఇందిరమ్మ ఇండ్లకు సంబంధించి ఇంటి స్థలం ఉన్న వారి జాబిత , ఇంటి స్థలం లేని వారి రెండు జాబితాలను గ్రామ సభలలో ప్రదర్శించాలని, అలాగే కొత్తగా గ్రామ సభలలో వచ్చే దరఖాస్తులను కూడా పరిశీలించాలని సూచించారు. జిల్లాలో అర్హులైన ప్రతీ ఒక్కరికీ రేషన్ కార్డులను ఇవ్వడం జరుగుతుందని రేషన్ కార్డుల మంజూరికి దరఖాస్తులను స్వీకరించే ప్రక్రియ నిరంతరం కొనసాగుతుందని స్పష్టం చేశారు. వ్యవసాయ యోగ్యమైన ప్రతీ భూమికి రైతు భరోసా కల్పించడం జరుగుతుందని అన్నారు. వ్యవసాయ అధికారులు, రెవిన్యూ అధికారులు సంయుక్తంగా రైతు భరోసా లబ్దిదారులను గుర్తించాలన్నారు. ఉపాధి హామీ పథకంలో కనీసం ఇరవై రోజుల పాటు కూలి పనికి వెళ్లిన వారికే ఇందిరమ్మ ఆత్మీయ భరోసా వర్తింప చేయడం జరుగుతుందని తెలిపారు. ప్రతీ కుటుంబంలో మహిళల బ్యాంకు ఖాతాల కే ఇందిరమ్మ ఆత్మీయ భరోసా మొత్తాన్ని బదిలీ చేయడం జరుగుతుందని అన్నారు. గూగుల్ మీట్‌లో ఐటీడీఏ పీవో ఖుష్బూ గుప్తా, అదనపు కలెక్టర్ శ్యామలాదేవి, సబ్ కలెక్టర్ యువరాజ్ మర్మట్ , సీఈఓ జితేందర్, తహసీల్దార్, డీపీవో, డీఏవో, సివిల్ సప్లై, ఎంపిడిఓ, వ్యవసాయ అధికారులు, ఎంపీవోలు, మున్సిపల్ కమిషనర్, తదితరులు పాల్గొన్నారు.



ఇంద్రాయి ఆలయంలో పూజలు చేస్తున్న ఆదివాసీలు

ఇంద్రాయి దేవతకు ఆదివాసీల పూజలు

ఇంద్రవెల్లి, జనవరి 19 (ఆంధ్రజ్యోతి): ఆదివాసీల ఆరాధ్యదైవం మండల కేంద్రంలోని ఇంద్రాయి ఆలయంలో పుష్య మాసం పూజలకు ఆదివారం ఉమ్మడి జిల్లా నుంచి ఆదివాసీలు అధిక సంఖ్యలో ఇంద్రాయి ఆలయానికి చేరుకొని ప్రత్యేక పూజలు చేశారు. నైవేద్యాలు సమర్పించి మొక్కులు సమర్పించారు. ఏటా పుష్య మాసాన్ని పురస్కరించుకుని ఇంద్రాయి ఆలయంలో పూజలు నిర్వహిస్తామని వారు తెలిపారు. ఇంద్రాయి ఆలయంలో పూజలు చేసి నైవేద్యాలు సమర్పించడం ద్వారా గ్రామాల్లో ఎలాంటి కీడు జరగదని ప్రజలు సుఖ సంతోషాలతో ఉంటారని వారు నమ్ముతున్నట్లు తెలిపారు.

వ్యాధులు, ప్రభుత్వ పథకాలపై అవగాహన



గిరిజన గ్రామాల్లో అవగాహన కల్పిస్తున్న కళాజాతా బృందం సభ్యులు

ఉట్నూర్, జనవరి 19 (ఆంధ్రజ్యోతి): జిల్లాలోని గ్రామీణ ప్రాంతాల్లో ప్రతీ సంవత్సరం ప్రబలుతున్న అంటూ వ్యాధులు, ప్రజా పాలన సాగిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై కళాజాతా బృందం ప్రచారం నిర్వహిస్తోంది. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా పౌర సంబంధాల అధికారి తిరుమల నేతృత్వంలో గోవిందరావు కళాకారుల బృందం ఉట్నూర్ మండలంలోని దొంగ చింత, సోనాపూర్, కుమ్మరి కుంట, నాగపూర్, చెరువుగూడ, జెండాగూడ, నీలాగొంది, నర్సాపూర్(జె), దంతనపల్లి, కామాయిపేట, గంగాపూర్, లక్కెటిపేట ప్రాంతాల్లో చలికాంలో ప్రబలుతున్న జ్వరాలు, డెంగ్యూ, మలేరియా ఇలాంటి వ్యాధులు దోమల ద్వారా విజృంభిస్తాయని వారు వివరిఅంచారు. అలాగే వాటి నివారణ కోసం ఇంటి పరిసరాల్లో పరిశుభ్రత పాటించాలని, మురికి నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని జాతీయ ఆరోగ్య మిషన్ ద్వారా రూపొందించిన ఆరోగ్య సూత్రాలను ఆట పాటల ద్వారా ప్రజలకు వివరిస్తున్నారు. అంతేకాకుండా ప్రజా పాలన ప్రభుత్వం అమలు చేస్తున్న ఆరు గ్యారెంటీల కార్యక్రమాలపై ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారు. కార్యక్రమంలో గోవిందరావు కళాకారుల బృందంలో రాథోడ్ శంకర్, గోడం ఆశిష్, నగేష్, ద్రుపదతో పాటు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

కేంద్ర ప్రభుత్వ నిధులతో అంగన్‌వాడీ భవనాలు



అంగన్‌వాడీ భవన నిర్మాణానికి భూమిపూజ చేస్తున్న ఎమ్మెల్యే పాయల

● **ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల శంకర్**

మావల, జనవరి 19(ఆంధ్రజ్యోతి): జిల్లాలో అంగన్‌వాడీ భవనాలు లేని ప్రతీ గ్రామంలో కేంద్ర ప్రభుత్వ నిధులతో భవనాలు నిర్మిస్తామని ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల శంకర్ అన్నారు. ఆదివారం బేల మండలంలోని సిరాన్న గ్రామంలో నిధులతో ఎన్‌ఆర్‌ఈజీఎస్ రూ.12 లక్షలతో అంగన్‌వాడీ భవన నిర్మాణానికి భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అంగన్‌వాడీ భవన నిర్మాణం పూర్తి చేసుకుంటే పిల్లల అసౌకర్యాన్ని దూరం చేసిన వారమవుతామన్నారు. త్వరగా అంగన్‌వాడీ భవనాన్ని పూర్తిచేయాలని సూచించారు. అలాగే రైతులకు వ్యవసాయానికి వెళ్లడానికి రహదారుల నిర్మాణాలు చేపట్టాలని ప్రభుత్వం ఆలోచనలో ఉందన్నారు. ఇప్పటికే గ్రామానికి నాలుగైదు రోడ్లను గుర్తించడం జరిగిందన్నారు. వచ్చే నాలుగేళ్లలోపు ఆదిలాబాద్ అసెంబ్లీ పరిధిలో రైతులకు సంబంధించిన రోడ్లు కూడా పూర్తి చేసే ప్రయత్నం చేస్తామని ఎమ్మెల్యే పాయల శంకర్ ఈ సందరంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు రాందాస్. అశోక్ రెడ్డి, నవీన్, నందు, రాము, భూమన్న, పార్టీ నాయకులు, గ్రామస్థులు, తదితరులు పాల్గొన్నారు.

● **రక్తదానం ప్రాణదానంతో సమానం**

మావల: రక్తదానం ప్రాణదానంతో సమానమని ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల శంకర్ పేర్కొన్నారు. ఆదివారం ఆదిలాబాద్‌లోని రిమ్స్ ఆసుపత్రిలో గల బ్లడ్ బ్యాంకులో శ్రీరామ్ సేన ఆధ్వర్యంలో నిర్వహించిన మెగా బ్లడ్ క్యాంప్‌ను డీఎంహెచ్‌వో నరేందర్ రాథోడ్, రిమ్స్ డైరెక్టర్ జైసింగ్ రాథోడ్‌తో కలిసి ఎమ్మెల్యే ప్రారంభించారు. శశికాంత్ జన్మదినం సందర్భంగా రక్తదానం చేసిన దాతలను ఎమ్మెల్యే అభినందించారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతీఒక్కరు రక్తదానం చేయాలని సూచించారు. రక్తదానంపై అపోహలను వీడాలన్నారు. రక్తదానంపై విస్తృతంగా అవగాహన కల్పించాలని ఎమ్మెల్యే సూచించారు.

వాహనం బోల్తా : ఒకరి మృతి


లోయలో బోల్తా పడిన ఐచర్ వాహనం


రిమ్స్‌లో బాధితులను పరామర్శిస్తున్న ఎమ్మెల్యే

నార్నూర్, జనవరి 19(ఆంధ్రజ్యోతి): కొముం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా కెరమెరి మండలంలోని ఆదివాసుల ఆరాధ్య దైవం జంగుబాయి దర్శనానికి వెళ్తుండగా ఆదివారం ఐచర్ వాహనం అదుపుతప్పి బోల్తా పడింది. దీంతో ఆదిలాబాద్ జిల్లా గుడిహత్నూర్ మండలం సూర్యగూడా గ్రామానికి చెందిన 59 మంది ఆదివాసీ భక్తులు గాయపడ్డారు. ఇందులో 40 మంది తీవ్రంగా గాయపడగా మరో 20 మందికి స్వల్పంగా గాయాలయ్యాయి. మెరుగైన చికిత్స కోసం ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని రిమ్స్ ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తుండగా పరిస్థితి విషమించడంతో ఒకరు మృతిచెందారు.

● 59 మందికి గాయాలు

గుడిహత్నూర్ మండలం సూర్యగూడ గ్రామానికి చెందిన కుమ్రం మాల్కు(62) అనే వ్యక్తి రాత్రి 11 గంటల సమయంలో మృతి చెందినట్లు ఆసుపత్రి వర్గాల ద్వారా తెలిసింది. మరో ఇద్దరి పరిస్థితి విషమంగానే ఉందని తెలుస్తోంది. జంగుబాయి దేవస్థానానికి వెళ్తున్న మార్గంలో నార్నూర్ మండలం కొత్తపల్లి(హెచ్) మల్కుగూడ వద్ద ఉన్న ఘాట్ రోడ్డులో వాహనం అదుపుతప్పి బోల్తా పడి లోయలోకి దూసుకెళ్లింది. నార్నూర్ 30 పడకల ప్రభుత్వాస్పత్రితో పాటు మెరుగైన వైద్యం కోసం ఉట్నూర్ పీహెచ్ సీ, ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని రిమ్స్ ఆస్పత్రికి తరలించారు. వాహన డ్రైవర్ అజాగ్రత్త వలననే వాహనం అదుపు తప్పి బోల్తా పడిందని స్థానికులు పోలీసులు అంచనా వేస్తున్నారు. కేసు దర్యాప్తు చేస్తున్నామని నార్నూర్ సీఐ రహీం పాషా తెలిపారు.

బాధితులకు పరామర్శ...

బాధితులను బోథ్ ఎమ్మెల్యే అనిల్‌యాదవ్, బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జి ఆడె గజేందర్‌లు బాధితులను రిమ్స్ ఆస్పతిలో పరామర్శించారు. క్షతగాత్రులకు సరైన వైద్యం అందించాలని రిమ్స్ డైరెక్టర్ జైసింగ్ రాథోడ్‌ను కోరారు.

బ్యాంకు అధికారుల ఒత్తిడి ఉన్నట్లు విచారణలో తేలలేదు

● వివరాలు వెల్లడించిన రూరల్ సీఐ కె.ఫణీంధర్ ● బ్యాంకులో రైతుమృతిపై విచారణ

మావల, జనవరి 19 (ఆంధ్రజ్యోతి): ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని ఐసీఐసీఐ బ్యాంకులో పురుగుల మందు తాగి మృతి చెందిన రైతు జాదవ్ దేవరావుపై బ్యాంకు అధికారులు ఒత్తిడి చేసినట్లు విచారణలో తేలలేదని రూరల్ సీఐ కె.ఫణీంధర్ వెల్ల డించారు. వివరాలలోకి వెళితే బేల మండలం రేణుగూడ గ్రామానికి చెందిన జాదవ్ దేవ్ రావు అనే వ్యక్తి 2019 సంవత్సరంలో ఐసీఐ సీఐ బ్యాంకు ఆదిలాబాద్‌లో తన ఐదు ఎకరాల పొలాన్ని మాడిగేజ్ చేసి, కిసాన్ క్రెడిట్ మాడిగేజ్ లోన్ 3,40,000 రుణాన్ని తీసుకున్నాడు. ప్రతి ఆరు నెలలకు ఒకసారి వడ్డీ రుణాన్ని చెల్లించవలసి ఉంటుంది. చివరి వడ్డీ 2024 మే నెలలో చెల్లించడం జరిగింది. అక్టోబర్‌లో చెల్లించాల్సిన వడ్డీ చెల్లించలేదు. దీనికై బ్యాంకు అధికారులు ప్రతిసారి ఫోన్ చేయడంతో మనస్తాపం చెంది ఆత్మహత్య చేసు కున్నాడని జాదవ్ దేవ్‌రావ్ కొడుకు ఆకాష్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు విచారణ చేపట్టిన మావల పోలీసులు ఐసీఐసీఐ బ్యాంకుకు వెళ్లా రు. అక్కడ బ్యాంకు మేనేజర్‌ను, బ్యాంకు సిబ్బందిని విచారించగా జాదవ్ దేవరావు బ్యాంకులో రుణం తీసుకున్న వాస్తవమేనని, అయితే అతనికి వడ్డీ చెల్లించాలని బ్యాంకు నుంచి గాని సిబ్బంది నుంచి గాని ఎలాంటి ఒత్తిడి చేయలేదని అదే విధంగా బ్యాంకు డిఫాల్ట్ లిస్టులో కూడా అతని పేరు లేదని అతని ఇంటికి గాని అతనికి గాని బ్యాంకు వడ్డీ కట్టవలసిందిగా ఎలాంటి వేధింపులకు పాల్పడలేదని తెలిపారు. బ్యాంకులో ఉన్న సీసీ కెమెరాల ఆధారంగా విచారణ చేపట్టిన పోలీసులు సీసీ కెమెరాలను క్షుణ్ణంగా పరిశీలించగా జాదవ్ దేవరావు అనే వ్యక్తి మోనోసిల్ అనే పురుగుల మందు బాటిల్‌ను ముందుగానే తీసుకొని వచ్చి బ్యాంకు బయటతాగి, తరువాత లోపలికి వచ్చి తాగినట్లు రికార్డు అయిందన్నారు. విచారణలో జాదవ్ దేవరావు బ్యాంకుకి వచ్చిన తరువాత బ్యాంకు అధికా రులతో కాని అక్కడ సిబ్బందితో మాట్లాడినట్లు గాని, వాగ్వాదం చేసుకు న్నట్లు గాని జరగలేదని పేర్కొన్నారు.

ఇంకా ఏమైనా సమస్య లు ఉన్నాయనే కోణంలో విచారణ చేపట్టిన పోలీసులు అత ని భార్యకు కిడ్నీ సమస్య వంటి అనారోగ్య సమస్యలు ఉన్నట్లు తెలిసిందన్నారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకున్న పోలీ సులు, పంచనామా నిర్వహించి పోస్టుమార్టం అనంతరం మృత దేహాన్ని కుటుంబ సభ్యులకు అప్పజెప్పడం జరిగిందని, అయితే ఎందుకు ఆత్మహత్య చేసుకున్నాడన్న కోణంలో పోలీసులు పూర్తిస్థాయి విచారణ చేపడుతున్నట్లు రూరల్ సీఐ తెలిపారు. పూర్తి విచారణ అనంతరం బ్యాంకు అధికారులపై చేసిన ఆరోపణలు నిజమైతే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

పోలీసుల అదుపులో మోటార్ సైకిల్ దొంగలు

బోథ్, జనవరి 19 (ఆంధ్రజ్యోతి) : హైదరాబాద్ నుంచి దొంగతనంగా మోటార్ సైకిల్ తీసుకువచ్చి స్థానికంగా విక్రయిస్తున్న ముఠా సభ్యుల నుంచి ఇరువురు వ్యక్తులను పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం. వారి వద్ద నుంచి రెండు ద్విచక్ర వాహనాలను స్వాధీన పరుచుకున్నట్లు తెలిసింది. ఈ వ్యవహారం సోనాల మండలంలోని ఓ వ్యక్తికి ఈ ముఠాతో సంబంధాలున్నట్లు సమాచారం. హైదరాబాద్ చుట్టుపక్కల నుంచి అంతేగాక పలు పట్టణాల నుంచి మోటార్ సైకిల్ దొంగతనంగా తీసుకు వచ్చే ముఠా సమాచారం స్థానిక పోలీసులకు తెలిసింది. దీంతో రంగంలోకి దిగిన బోథ్ పోలీసులు మధ్యవర్తి అయిన సోనాలవాసిని పట్టుకొని కూపీ లాగితే రెండు ద్విచక్ర వాహనాలు లభించినట్లు తెలిసింది. అయితే మరి కొంత మందికి ఈ ముఠాతో సంబంధాలు ఉన్న ట్లు సమాచారం. ద్విచక్ర వాహనాలను దొంగ లిస్తూ తిరుగుతున్న ముఠాతో స్థానికంగా ఉన్న పలువురు వ్యక్తులతో సంబంధాలు ఉన్నట్లు పోలీసులు గుర్తిస్తున్నారు. ద్విచక్ర వాహనాలు దొంగిలించి స్థానికంగా విక్రయించడంతో పాటు పొరుగున ఉన్న మహారాష్ట్ర సైతం తీసుకువెళ్లి విక్రయిస్తున్నట్లు పలువురు పేర్కొంటున్నారు. మహారాష్ట్రలో పట్టుకునేవారు ఉండరన్న ఉద్దేశంతో తక్కువ ధరల్లో విక్రయిస్తున్నట్లు తెలిసింది.

మద్యానికి బానిసై ఆత్మహత్య

ఉట్నూర్, జనవరి 19 (ఆంధ్రజ్యోతి) : ఉట్నూర్ మండలంలోని లింగోజి తండా గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న సేవాదాస్ నగర్‌కు చెందిన రాథోడ్ గోకుల్(45) మద్యానికి బానిసై పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడని సబ్‌ఇన్‌స్పెక్టర్ మనోహర్ తెలిపారు. ఈనెల 12న తాగి వచ్చిన భర్తను భార్య మందలించడంతోపాటు తాగుడు కోసం అప్పులు చేస్తున్నావని ఆగ్రహించడంతో మనస్తాపానికి గురైన గోకుల పురుగుల మందు తాగి పడిపోయాడు. వెంటనే ఆస్పత్రికి తరలించి రిమ్స్‌కు తరలించి వైద్యం అందిస్తుండగా ఆదివారం మృతిచెందాడని తెలిపారు. మృతుడికి ఇద్దరు కొడుకులు భార్య ఉండగా కుమారుడు రాథోడ్ లోకేష్ ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నామన్నారు.

రైతు భరోసా గ్రామసభలు

బోథ్, జనవరి 19 (ఆంధ్రజ్యోతి) : ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రైతు భరోసా కార్యక్రమం లబ్దిదారుల ఎంపిక కోసం గ్రామాల్లో సర్వే కొనసాగుతుంది. అనేక గ్రామాల్లో రైతులు ఇచ్చిన భూముల్లో నిర్మించిన ప్రభుత్వ భవనాలకు సహితం రైతుబంధు వస్తుంది. అంతేగాక వెంచర్లుగా ఏర్పాటైన భూములకు సైతం రైతు భరోసా నిధులు వస్తున్నాయి. దీంతో ప్రభుత్వం అసలైన రైతులను గుర్తించేందుకు సమావేశాలు నిర్వహిస్తుంది. అయితే ఎలాంటి అనుమతులు లేకుండా కొంతమంది వ్యక్తులు వెంచర్లను నిర్వహిస్తున్నారు. అయితే వారికి సైతం రైతు భరోసా నిధులు వస్తుండడంతో ప్రభుత్వం ప్రజల సమక్షంలో సమావేశాలను నిర్వహిస్తుంది. కర్త్యాడ గ్రామంలో జరిగిన సమావేశంలో వ్యవసాయ విస్తరణ అధికారి కొత్తూరి రాము, రెవెన్యూ అధికారి మురళీధర్, గ్రామ ప్రజలు, రైతులు పాల్గొన్నారు.

సహకార సంఘం డైరెక్టర్‌కు సన్మానం

బోథ్, జనవరి 19 (ఆంధ్రజ్యోతి) : సహకార సంఘం డైరెక్టర్‌గా రైతులకు సేవలందిస్తూ సామాజిక స్పృహతో వివిధ పాఠశాలల ఆవరణలో విద్యార్థులకు ఇబ్బందులు కలగకుండా ఎర్ర మొరం పోయించడంతో విద్యార్థులకు కాలినడక కష్టాలు తప్పవని పలు ఉపాధ్యాయులు పేర్కొన్నారు. విద్యార్థులు ఇబ్బందులను గమనించి పాఠశాలల్లో ఎర్ర మొరం పోయించడం సామాజిక స్పృహకు నిదర్శమని ఎంఈఓ కుమ్మరి పోశెట్టి పేర్కొన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఆర్‌టీవీ ప్రసాద్, అప్పల శ్రీనివాస్ రెడ్డి, సత్యనారాయణ, అమరేందర్, హనుమాన్లు, శంకర్, గంగారం పడగల విజయ్ కుమార్, లక్ష్మణ్, గంగయ్య, సాగర్, బ్రహ్మానందం, రఘుపతి తదితరులు పాల్గొన్నారు.

ఇంద్రవెల్లి మార్కెట్ కమిటీ ఛైర్మన్‌కు సన్మానం

నార్నూర్, జనవరి 19 (ఆంధ్రజ్యోతి) : ఇంద్రవెల్లి మార్కెట్ కమిటీ ఛైర్మన్‌గా బాధ్యతలు చేపట్టిన ముఖాడే ఉత్తం మొట్ట మొదటిసారిగా నార్నూర్‌కు వచ్చినందుకు ప్యాక్స్ ఇన్‌చార్జి ఛైర్మన్ సురేష్ ఆడె తన ఇంటికి స్వాగతం పలికి వారికి గ్రామస్తులతో కలిసి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. నార్నూర్ గాదిగూడ మండల అభివృద్ధికి సహకరించాలని గ్రామస్తులు కోరగా మార్కెట్ కమిటీ ఛైర్మన్ సానుకూలంగా స్పందించారు ఎలాంటి సమస్య ఉన్న తన దృష్టికి తీసుకువస్తే వెంటనే వాటిని పరిష్కరించేందుకు తనవంతు కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు కార్యక్రమంలో గ్రామస్తులు దిగంబర్ ఆడె, అలాం ఖాన్, సయ్యద్ కాసీం, శివాజీ రాథోడ్, బాబా ఖాన్, ముబాసిక్ ఖాన్, జాకిరుల్ల, షేక్ నసీర్ పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

నార్నూర్, జనవరి 19 (ఆంధ్రజ్యోతి) : బేల మండలంలోని సైదుపూర్ రేణిగుంట గ్రామానికి చెందిన రైతు వ్యవసాయ అప్పులు తీర్చలేక బ్యాంకులో ఆత్మహత్య చేసుకున్నాడు. విషయం తెలుసుకున్న నార్నూర్ మాజీ సర్పంచ్ బి.గజానంద్ నాయక్ వారి గ్రామానికి వెళ్లి కుటుంబ సభ్యులు కలిసి పరామర్శించారు. ప్రగాఢ సానుభూతి తెలిపారు. వారి వెంట మాజీ సర్పంచ్ రోహిదాస్, చరణ్ నాయక్, శంకర్ నాయక్ ఉన్నారు.

గుంతల్లో ప్రయాణం.. నరకప్రాయం!!

(5వ పేజీ తరువాయి...)

భవనాల శాఖ అధికారులు పేర్కొంటున్నారు. ఇప్పటి వరకు ఈ రోడ్డు నిర్మాణం పనుల కోసం ఏడు సార్లు టెండర్లు పిలవడం జరిగిందని, అయినా కాంట్రాక్టర్లు ముందుకు రావడం లేదని అధికార వర్గాలు పేర్కొంటున్నాయి. రోడ్లు భవనాల శాఖలో పనిచేస్తున్న కాంట్రాక్టర్లకు సకాలంలో బిల్లులు చెల్లించకపోతుండడంతో.. చేసిన పనులకు బిల్లులు ఎప్పుడు వస్తాయో? తెలియదని, అందుకే ముందుకు రావడం లేదని కాంట్రాక్టర్లు సైతం పేర్కొంటున్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం పెండింగ్ బిల్లులు ఉన్న కాంట్రాక్టర్లకు నిధులు మంజూరు చేసి కొత్త పనులు జరిగే విధంగా చర్యలు తీసుకుంటేనే రోడ్లు బాగుపడతాయని పరిశీలకులు అంటున్నారు. గుంతలమయమైన రహదారులకు తక్షణమే మరమ్మతు చర్యలు చేపట్టాలంటూ ఉమ్మడి జిల్లావాసులు కోరుతున్నారు. ఏజెన్సీలోని సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలంటూ ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వంపై ఆదివాసీ, గిరిజనులు భారీ ఆశలు పెట్టుకున్నారు.

క్రీడలు స్నేహభావాన్ని పెంపొందిస్తాయి

● మాజీ మంత్రి జోగు రామన్న

మావల, జనవరి 19 (ఆంధ్రజ్యోతి): క్రీడల ద్వారా స్నేహాభావ సంబంధాన్ని పెంపొందించుకుంటూ క్రీడలను మరింత అభివృద్ధి చేస్తూ ముందుకు పోవాలని మాజీ మంత్రి జోగు రామన్న పేర్కొన్నారు. ఏసీఎల్ టోర్నమెంట్ 13వ సీజన్ క్రికెట్ పోటీలు ఆదివారం ఫైనల్ కొనసాగింది. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రతిభ కనబరిచిన క్రీడాకారులకు బహుమతులు ప్రధానం చేశారు. 11 స్టార్ వీఎస్ న్యూ స్టార్ తలపడగా ఫైనల్ విజేతగా 11 స్టార్ నిలిచింది. వారికి 50 వేల ప్రైస్ మనీని జోగు ఫౌండేషన్ తరపున అందజేశారు. అనంతరం జోగు రామన్న మాట్లాడుతూ ఎస్ఎల్ క్రికెట్ టోర్నమెంట్ గత 13 సంవత్సరాలుగా విజయవంతంగా కొనసాగుతుందని కమిటీ సభ్యులను అభినందించారు. ఆదిలాబాద్‌కు చెందిన హెచ్‌సీఏ హైదరాబాదు నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న హిమ తేజ, అలాగే అండర్ 16 విదర్భ నుండి ఆడుతున్న కషాప్ పటాస్కర్ వంటి క్రీడాకారులు ఉన్నత స్థాయికి ఎదిగారన్నారు. కార్యక్రమంలో సాజితోద్దీన్ యూనిస్ అక్బాని, బట్టు సతీష్, బుట్టి శివ,షేక్ ఆలం, కమిటీ సభ్యులు, అధ్యక్షులు అయూబ్,వైస్ ప్రెసిడెంట్ అద్నన్ పాల్గొన్నారు.

క్రీడలతో మానసిక ఉల్లాసం : ఎమ్మెల్యే

బోథ్, జనవరి 19 (ఆంధ్రజ్యోతి) : క్రీడలతో స్నేహబంధం పెరగాలని ఎమ్మెల్యే జాదవ్ అనిల్ పేర్కొన్నారు. ఆదివారం మండలంలోని పొచ్చెర గ్రామంలో నిర్వహించిన క్రీడా పోటీల విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ క్రీడలు స్నేహభావాన్ని పెంపొందించుతాయని యువకులు ఐకమత్యంతో ఉండి ఆటలను నిర్వహించుకోవాలన్నారు. ఆదివారం జరిగిన ఫైనల్ పోటీలలో బోథ్, ఇచ్చోడ గ్రామాల టీమ్‌లు పోటీపడ్డాయి. మొదటి బహుమతిగా 25 వేల రూపాయలు రెండవ బహుమతిగా 15 వేల రూపాయలు ఎమ్మెల్యే సొంత డబ్బులను అందించారు. గత ప్రభుత్వం అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ సీఎం కప్ పేరుతో క్రీడలను ప్రోత్సహించడం జరిగిందని పేర్కొన్నారు. పోటాపోటీగా ఆటలను ఆడాలని పోటీ అనేది ఆట వరకే పరిమితం కావాలన్నారు. కార్యక్రమంలో మండల పార్టీ కన్వీనర్ నారా యణ రెడ్డి, మాజీ ఎంపీపీ తుల శ్రీనివాస్, మాజీ సర్పంచ్ దివాకర్ రెడ్డి, రాజారెడ్డి, రమణారెడ్డి, శమిందర్ రెడ్డి, చింటూ రెడ్డి, రాజు, శ్రావణ్, ప్రవీణ్ రెడ్డి, బోథ్ మాజీ సర్పంచ్ సురేందర్ యాదవ్, రైతు నాయకులు బొడ్డు శ్రీనివాస్, సోనాల మాజీ సర్పంచ్ చెట్ల పెళ్లి సదానంద్, నాయకులు ఎ. రాజు పట్టణ అధ్యక్షులు ప్రశాంత్, కౌటాబి గ్రామ నాయకులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబ సభ్యులకు పరామర్శ..

పొచ్చెరా గ్రామంలో ఇటీవల మృతి చెందిన కలిగేటి సంతన్న కుటుంబాన్ని ఎమ్మెల్యే జాదవ్ అనిల్ ఆదివారం మధ్యాహ్నం పరామర్శించారు. ఆయన మృతి గల కారణాలను కుటుంబీకులను అడిగి తెలుసుకున్నారు. ఆందోళన చెందవద్దని అన్ని విధాలుగా సహకారం అందే విధంగా చూస్తామన్నారు. ఆయన వెంట పార్టీ నాయకులు ఉన్నారు.

రేషన్ డీలర్ల సమావేశం

లక్ష్మణచాంద, జనవరి 19 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని తహసీల్దార్ కార్యాలయంలో ఆదివారం రేషన్ డీలర్ల సమావేశం నిర్వహించారు. మండల రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ నరేందర్ రెడ్డి రేషన్‌కు సంబంధించిన పలు అంశాలపై డీలర్లకు పలు సలహాలు, సూచనలు అందజేశారు. రేషన్ సక్రమంగా పంపిణీ చేయాలన్నారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల రేషన్ డీలర్లు పాల్గొన్నారు.

25 నుంచి అఖండ హరినామ సప్తాహం ప్రారంభం

ముథోల్, జనవరి 19 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని చించాలలో ఈ నెల 25 నుంచి స్థానిక హనుమాన్ ఆలయంలో అఖండ హరినామ సప్తాహం ప్రారంభం కానున్నట్లు గ్రామస్తులు తెలిపారు. ఈ సప్తాహం 25 నుంచి ఫిబ్రవరి 2వ తేదీ వరకు శ్రీ నారాయణ మహారాజ్ యాతల్‌కర్ నేతృత్వంలో అంగరంగ వైభవంగా జరుగనున్నట్లు తెలిపారు. గత 25 సంవత్సరాల నుంచి గ్రామస్తులు కలిసికట్టుగా ఉండి ఈ భక్తి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. ప్రతిరోజు జిల్లాలోని ఆయా ప్రాంతాల నుంచే కాకుండా మహారాష్ట్ర నుంచి సైతం భజన బృందాలు పాల్గొని భజన చేస్తారు. రాత్రి వేళల్లో మహారాజులతో కీర్తనలు, ప్రతిరోజు వేకువ జామున కాకడ హారతితో పాటు ఏడు రోజులు భక్తి శ్రద్ధలతో ఈ కార్యక్రమం నిర్వహిస్తారు.

ప్రధాని చిత్రపటానికి క్షీరాభిషేకం

సోన్, జనవరి 19 (ఆంధ్రజ్యోతి) : పసుపు బోర్డు ఏర్పాటుపై హర్షం వ్యక్తం చేస్తూ సోన్ మండలం మాదాపూర్ గ్రామంలో దేశ ప్రధాని నరేంద్ర మోదీ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ... పసుపు బోర్డు ఏర్పాటుతో శతాబ్దాల కల నెరవేరబోతోందని సంతోషం వ్యక్తం చేస్తూ ప్రధాన మంత్రి నరేంద్ర మోదీకి ధన్యవాదాలు తెలిపారు.

బాధిత కుటుంబసభ్యులకు పరామర్శ

కుబీర్, జనవరి 19 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని పల్సి గ్రామానికి చెందిన శీలం దురుపతి ఇటీవల ఉత్తరప్రదేశ్‌లోని వృందావన్‌లో జరిగిన అగ్ని ప్రమాదంలో బస్సులో సజీవ దహనం అయి మృతి చెందిన విషయం తెలిసిందే. అయితే ఆదివారం ఆయన కుటుంబ సభ్యులను మాజీ ఎమ్మెల్యే విఠల్‌రెడ్డి పరామర్శించారు. మృతికి కారణాలను అడిగి తెలుసుకొని ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. ఈయన వెంట నాయకులు తూం రాజేశ్వర్, విజయ్‌కుమార్, మాజీ జెడ్పీటీసీ చౌహాన్ శంకర్, మాజీ మార్కెట్ కమిటీ ఛైర్మన్ కందూర్ సంతోష్, ఆలయ కమిటీ ఉపాధ్యక్షులు సూది రాజన్న తదితరులున్నారు.

పారదర్శకంగా అర్హుల గుర్తింపు



సమావేశంలో మాట్లాడుతున్న అధికారులు

ముథోల్, జనవరి 19 (ఆంధ్రజ్యోతి) : ప్రభుత్వ సంక్షేమ పథకాలైన రేషన్ కార్డులు, రైతుభరోసా, ఆత్మీయ రైతు భరోసా, ఇందిరమ్మ ఇళ్ల పథకాల లబ్ధికి అర్హుల గుర్తింపుసర్వేను మండలంలో పకడ్బందీగా చేపడుతున్నామని ముథోల్ తహసీల్దార్ శ్రీకాంత్, ఎంపీడీవో శివ కుమార్‌లు తెలిపారు. ఆదివారం ముథోల్‌లోని తహసీల్దార్ కార్యాలయంలో ఉన్నతాధికారుల వీడియో కాన్ఫరెన్స్ ముగిసిన అనంతరం రెవెన్యూ, ఎంపీడీవో, వ్యవసాయ శాఖ, ఉపాధి హామీ సిబ్బందితో పాటు రేషన్ షాప్ డీలర్లతో కలిసి ఏర్పాటు చేసిన సమావేశంలో అనంతరం విలేకరులతో వారు మాట్లాడారు. ప్రజా పాలనలో ఇందిరమ్మ పథకాలకు వచ్చిన 9,374 దరఖాస్తులను క్షేత్రస్థాయిలో వెళ్లి సర్వే పూర్తి చేసినట్లు తెలిపారు. అలాగే కొత్త రేషన్ కార్డుల కోసం మండలంలో 1035 దరఖాస్తులు రాగా క్షేత్రస్థాయిలోకి వెళ్లి ఆర్థిక స్థితిగతులను తెలుసుకొని పకడ్బందీగా సర్వే పూర్తి చేశామన్నారు. అలాగే 2016 సంవత్సరం నుండి ఇప్పటి వరకు మీసేవ ద్వారా 2,596 దరఖాస్తులు వచ్చాయని ఇందులో పేర్లు నమోదు, తొలగింపు, రేషన్ కార్డుల కొరకు దరఖాస్తులు వచ్చినట్లు తెలిపారు. క్షేత్రస్థాయిలో వెళ్లి వీటిని పరిశీలిస్తున్నట్లు పేర్కొన్నారు. రేషన్ షాప్ డీలర్ల సహకారంతో కూడా పకడ్బందీగా అర్హులైన వారికి అందేలా చర్యలు చేపడుతున్నామన్నారు. అలాగే ఇందిరమ్మ ఇళ్లకు దరఖాస్తులు చేసుకోని వారు, దరఖాస్తు చేసుకున్న సర్వేలో పేరు రానివారు, రేషన్ కార్డు కోసం దరఖాస్తు చేసుకోని వారు, దరఖాస్తు చేసుకున్న జాబితాలో పేరు రానివారు ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. ఇది నిరంతర ప్రక్రియ అని పేర్కొన్నారు.

నిర్మల్ కవులకు జాతీయ పురస్కారాలు


కవి నేరెళ్ల హనుమంతు పురస్కార గ్రహీత

నిర్మల్ అర్బన్, జనవరి 19 (ఆంధ్రజ్యోతి) : నిర్మల్ పట్టణంకు చెందిన ఇద్దరు కవులకు జాతీయ పురస్కారాలు వరించాయి. శ్రీ గౌతమేశ్వర సాహితీ కళా సేవా సంస్థ శ్రీ ఆర్యాని సకల కళావేదిక ఆధ్వర్యంలో జాతీయ స్థాయి సంక్రాంతి ప్రతిభ పురస్కారాల ప్రధానోత్సవం కరీంనగర్‌లోని ఫిలింభవన్‌ని వేదికగా ఆదివారం జరిగింది. గత నాలుగు సంవత్సరాలుగా నిరంతరంగా రోజు కవిత్వాన్ని రాస్తున్న కవి రచయిత ప్రభుత్వ ఉపాధ్యాయులు అంబటి నారాయణకు సాహితీ రత్న, గత నాలుగు దశాబ్దాలుగా సహితీ సేవలతో పాటు సామాజిక సేవలు చేస్తున్న నేరెళ్ల హనుమంతుకు సాహితీ కిరణం పురస్కారంతో సత్కరించారు.

రోడ్డుభద్రత నియమాలు పాటించాలి

● భైంసాటౌన్ ఎస్ఐ మహ్మద్‌గౌస్


సమావేశంలో మాట్లాడుతున్న భైంసా టౌన్ ఎస్ఐ మహ్మద్ గౌస్

భైంసా, జనవరి 19 (ఆంధ్రజ్యోతి): వాహన చోదకులతో పాటు పాదాచారులు రోడ్డు భద్రతా నియమావళిని పాటిస్తే ప్రమాదాలు తగ్గుతాయని భైంసా టౌన్ ఎస్ఐ మహ్మద్ గౌస్ పేర్కొన్నారు. జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాలలో భాగంగా ఆదివారం భైంసా బస్టాండ్ ప్రాంతంలో ఆటో డ్రైవర్లకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించి మాట్లాడారు. మద్యం సేవించి వాహనాలను నడుపరాదన్నారు. సెల్ ఫోన్ మాట్లాడుతూ, పక్క వారితో మాట్లాడుతూ వాహనాలు నడిపితే ప్రమాదాలు చోటు చేసుకుంటాయన్నారు. మూల మలుపుల వద్ద , ముందరి వాహనాలను ఓవర్ టేక్ చేసే సమయంలో జాగ్రత్తగా వాహనాన్ని నడుపాలన్నారు. ద్విచక్ర వాహన చోదకులు హెల్మెట్ , నాలుగు చక్రాల వాహన చోదకులు సీట్ బెల్ట్ విధిగా ధరించాలని పేర్కొన్నారు. ఇందులో భైంసా టౌన్ ఏఎస్ఐ దేవరావ్ పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

నిర్మల్ అర్బన్, జనవరి 19 (ఆంధ్రజ్యోతి) : ఇటీవల అకాల మరణం చెందిన నిర్మల్ మున్నూరు కాపు యువజన సంఘం సభ్యులు కొప్పుల మురళి కుటుంబానికి ఆదివారం నిర్మల్ మున్నూరు కాపు యువజన సంఘం ఆధ్వర్యంలో 50 వేల రూపాయల నగదు సహాయాన్ని అందజేశారు.

పెద్దమ్మ తల్లికి ప్రత్యేక పూజలు

పెంబి, జనవరి 19 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని మందపల్లి గ్రామంలోని పెద్దమ్మ తల్లికి ఆదివారం కాంగ్రెస్ మండల నాయకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఖానాపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యేగా బొజ్జు పటేల్ గెలిస్తే ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తామని మొక్కడంతో బొజ్జు పటేల్ గెలువడంతో ఆలయంలో పెద్దమ్మ తల్లికి మొక్కులు చెల్లించుకున్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు సల్ల స్వప్నిల్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు లింగారెడ్డి, హేమ్లా నాయక్, భీమ్ రావు, గొర్ల రాజన్న, తులాల శంకర్, లక్ష్మణ్, నాను నాయక్, చిన్ను పటేల్, సుంగా పటేల్ తదితరులు ఉన్నారు.

అర్హులందరికీ రేషన్‌కార్డులు ఇవ్వాలి

భైంసా, జనవరి 19 (ఆంధ్రజ్యోతి): గత, ప్రస్తుత ప్రభుత్వ హయాంలో దరఖాస్తు చేసుకున్న అర్హులందరికీ తప్పనిసరిగా రేషన్‌కార్డులను అందివ్వాలని భైంసా మున్సిపల్ బీజేపీ ఫ్లోర్ లీడర్ సిందె కపిల్ డిమాండ్ చేశారు. ఆదివారం పార్టీ ప్రతినిధులు రాము, కోర్వ శ్రీకాంత్‌లతో కలిసి స్థానికంగా మాట్లాడారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయంతో పాటు ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వ హయంలో వేలాది మంది రేషన్‌కార్డుల కోసం దరఖాస్తులు చేసుకున్నారని పేర్కొన్నారు. భైంసా మున్సిపల్ పరిధిలోనే ప్రజాపాలన కార్యక్రమంలో 9 వేలకు పైగానే రేషన్‌కార్డుల కోసం దరఖాస్తులు చేసుకోగా ప్రభుత్వం కంటితుడుపు చర్యగా కేవలం 1536 మాత్రమే వాటిని అర్హులుగా గుర్తించి లబ్దిదారులుగా గుర్తింపు సర్వే నిర్వహించడం ఎంత వరకు సబబని ప్రశ్నించారు. అర్హులందరికి తప్పనిసరిగా రేషన్‌కార్డులను అందివ్వాలన్నారు. లేని పక్షంలో పార్టీ ఆధ్వర్యంలో ఆందోళనలను తీవ్రతరం చేస్తామని వెల్లడించారు.

ఈద్గా నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని వినతి

నర్సాపూర్(జి), జనవరి 19 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని చాక్‌పల్లి గ్రామంలోని ఈద్గా కోసం నిధులు కేటాయించాలని ఆదివారం ముథోల్ మాజీ ఎమ్మెల్యే విఠల్ రెడ్డిని మైనార్టీ నాయకులు, గ్రామ పెద్దలు కలిసి వినతి పత్రం అందజేశారు. మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ... నిధుల మంజూరుకు తనవంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో నాయకులు ప్రవీణ్ పటేల్, ముస్లిం మైనార్టీ నాయకులు మక్బుల్, జామా మసీద్ సదర్ మొహమ్మద్ మోహిన్, నాయబ్ సదర్ షేక్ అఫ్రోజ్, మొహమ్మద్ అలీమ్, షేక్ హైమద్ పాల్గొన్నారు.

నీటి గుంటలో పడి ఒకరి మృతి

భైంసా రూరల్, జనవరి 19 (ఆంధ్రజ్యోతి) : భైంసా మండలంలో ఆదివారం ఒక్కెర ప్రసాద్(38) అనే వ్యక్తి నీటి గుంటలో పడి మృతి చెందాడు. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... మహాగాం గ్రామానికి చెందిన ఒక్కెర ప్రసాద్ మేస్త్రి పని చేస్తూ జీవనం కొనసాగించేవాడు. గత కొద్ది రోజుల నుంచి ఆర్థిక ఇబ్బందులు ఉండడం వలన ప్రతిరోజు మద్యం సేవించేవాడు. శనివారం ఇంటి నుండి బయలుదేరి రాత్రి వరకు ఇంటికి రాకపోవడంతో కుటుంబీకులు చుట్టుపక్కల వెతికినా ఆచూకీ లభించలేదు. ఆదివారం ఉదయం గ్రామ శివారులోని నీటి గుంటలో ఒక్కెర ప్రసాద్ మృతదేహం కనిపించింది. భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తామని ఎస్సై మాలిక్ తెలిపారు.

కడుపునొప్పి భరించలేక ఒకరి ఆత్మహత్య

భైంసా రూరల్, జనవరి 19 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని చుచుంద్ గ్రామానికి చెందిన యోగేష్(22) ఉరి వేసుకొని మృతిచెందాడు. యోగేష్ గత కొన్ని రోజులుగా తీవ్రమైన కడుపు నొప్పితో బాధపడుతూ ఉండేవాడు. ఎన్నో ఆసుపత్రుల్లో చూపించుకున్నప్పటికీ కడుపు నొప్పి తగ్గకపోగా ఇంట్లో ఎవరు లేని సమయంలో సీలింగ్ ఫ్యాన్‌కు నైలాన్ తాడుతో ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. మృతుడి తండ్రి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తామని ఎస్సై మాలిక్ తెలిపారు.

మోకాలి నొప్పి భరించలేక మరొకరు...

లక్ష్మణచాంద, జనవరి 19 (ఆంధ్రజ్యోతి) : మోకాలి నొప్పి భరించలేక వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండలంలోని చంద్రపూర్ (రాచాపూర్) గ్రామంలో ఆదివారం చోటుచేసుకుంది. ఎస్సై సుమలత తెలిపిన వివరాల ప్రకారం... చంద్రపూర్ వాసి బన్నెబోయిన పోశెట్టి(48) అనే వ్యక్తి కొంతకాలంగా మోకాళ్ల నొప్పితో బాధపడుతున్నాడు. నిర్మల్ ప్రభుత్వ ఆసుపత్రిలో తన మోకాలికి ఆపరేషన్ చేయించుకున్నాడు. అయినా నొప్పి తగ్గలేదు. దీంతో తీవ్ర మనస్థాపానికి గురై తన పాత ఇంటిలో ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. మృతుడి భార్య రాజమణి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఆమె తెలిపారు.

ఏకగ్రీవంగా కుమ్మరి సంఘం ఎన్నికలు

నర్సాపూర్(జి), జనవరి 19 (ఆంధ్రజ్యోతి) : మండల కేంద్రంలో కుమ్మరి సంఘం ఎన్నికలు సంఘ భవనంలో ఆదివారం నిర్వహించారు. గ్రామ అధ్యక్షుడిగా కుమ్మరి రాజేందర్, ఉపాధ్యక్షుడు, క్యాషియర్‌గా రాజన్న, సలహా సభ్యులుగా గణేష్, పెద్ద రాజేశ్వర్, మహేష్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కుమ్మరి సంఘం అభివృద్ధికి ఎల్లప్పుడూ కృషి చేస్తానని సంఘం అధ్యక్షుడు రాజేందర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం సభ్యులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఒకరికి తీవ్ర గాయాలు

నర్సాపూర్(జి), జనవరి 19 (ఆంధ్రజ్యోతి) : మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ ముందర ఆదివారం టాటా ఏసీ, ద్విచక్ర వాహనం ఢీకొనడంతో ఒకరికి తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు తెలిపిన వివరాల మేరకు నిర్మల్ నుండి భైంసా వైపు వెళ్తున్న టాటా మ్యాజిక్ వాహనం బైక్‌పై వెళ్తున్న వ్యక్తికి ఢీకొట్టడంతో తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే స్థానికులు 108కు సమాచారం అందించడంతో బాధితుడిని నిర్మల్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మండల కేంద్రంలో జాతీయ రహదారి నుండి గ్రామం వైపు వెళ్లాలంటే ఒకే ఒక కూడలి ఉండడంతో ప్రయాణికులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కూడలి వద్ద ట్రాఫిక్ పోలీసులను నియమిస్తే సమస్య తీరుతుందని గ్రామస్తులు అంటున్నారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం


పాల్గొన్న పూర్వ విద్యార్థులు

లక్ష్మణచాంద, జనవరి 19 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని చామన్‌పెల్లి గ్రామంలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన 2008-09 బ్యాచ్ 10వ తరగతి విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. చామన్‌పెల్లి నుంచి లక్ష్మణచాందలో గల డీఎస్ ఆర్ ఫంక్షన్ హాల్‌కు ర్యాలీగా వచ్చారు. విద్యాబుద్ధులు నేర్పిన గురువులకు పాదాభివందనం చేసి సన్మానించారు. అనంతరం తమ మధుర జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. కార్యక్రమంలో చామన్ పెల్లి తాజా మాజీ ఎంపీటీసీ పడి గెల సురేష్, ఉపాధ్యాయులు, విద్యార్థులు ఉన్నారు.

ఫటా..ఫట్...

చలికాలం పశువుల పట్ల ప్రత్యేకశ్రద్ధ చూపాలి

● డాక్టర్ ఎన్.రవీందర్, మండల పశు వైద్యాధికారి, ముథోల్



ఆంధ్రజ్యోతి: మండలంలో మొత్తం ఎన్ని పశువులు ఉన్నాయి?

అధికారి: మండలంలో పెద్ద జాతి పశువులు 9వేల వరకు ఉన్నాయి. అలాగే మేకలు, గొర్రెలు 23,000, నాటుకోళ్లు 3000 ఉన్నాయి.

ఆంధ్రజ్యోతి: శీతాకాలంలో చలి తీవ్రత దృష్ట్యా పశువులకు ఏవిధమైన జాగ్రత్తలు పాటించాలి?

అధికారి: చలికాలంలో పశువుల యజమానులు పశువులకు షెడ్డులు ఏర్పాటు చేసి, షెడ్యూలలోనే పశువులను కట్టి వేయాలి. నేల తేమ లేకుండా చూడాలి. ఇప్పటికే పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు, లంపింగ్ స్కిన్ వ్యాధి రాకుండా టీకాలు వేశాము. ఇంకా ఏమైనా మిగిలిన పశువులుంటే తప్పకుండా వాటికి టీకాలు వేస్తాము. యజమానులు తాము సూచించిన జాగ్రత్తలు పాటించినట్లయితే పశు పోషణ లాభదాయకంగా ఉంటుంది.

ఆంధ్రజ్యోతి: పాల దిగుబడి అధికంగా రావాలంటే ఎలాంటి చర్యలు తీసుకోవాలి?

అధికారి: చలి ఎక్కువ ఉన్న దృష్ట్యా కూడా తగ్గుముఖం పట్టే అవకాశం ఉంది. కాబట్టి పశువులకు పచ్చి మేతతో పాటు లవణ మిశ్రమాలు ఇచ్చినట్లయితే పాల దిగుబడి పెరుగుతుంది. అలాగే చలి కాలం షెడ్డు తేమ లేకుండా చూసుకోవాలి.

ఆంధ్రజ్యోతి: పశు సంవర్ధక శాఖ ద్వారా ఏమైనా సబ్సిడీ పథకాలు అందుబాటులో ఉన్నాయా?

అధికారి: కేంద్ర ప్రభుత్వం ద్వారా నేషనల్ లైవ్ స్టాక్స్ మిషన్ పథకం కింద 50శాతం సబ్సిడీ ద్వారా గొర్రెలు, మేకలు, పెరటి కోళ్ల పెంపకం అందిస్తున్నాయి. అవసరమైన వారు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది. తమకు సంప్రదించినట్లయితే తగు సూచనలు ఇస్తాం.

ఆంధ్రజ్యోతి: కృత్రిమ గర్భధారణ గురించి ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారు?

అధికారి: పశువులలో కృత్రిమ గర్భాలను గురించి ఎదకు వచ్చిన పశువులకు ప్రత్యేకంగా శిబిరాలు ఏర్పాటు చేసి కృత్రిమ గర్భధారణ కార్యక్రమం చేపడుతున్నాం. అలాగే పశువుల యజమానులు తమ పశువులు ఎదకు వచ్చినప్పుడు గోపాలమిత్ర గాని, నేరుగా లేదా ఫోన్ ద్వారా సంప్రదించినట్లయితే ఇంటికి వెళ్లే లేదా శిబిరం ఏర్పాటు చేసి ఉచితంగా కృత్రిమ గర్భధారణ కార్యక్రమం చేపడుతున్నాం. పశువులకు ఎలాంటి జబ్బులు వచ్చిన తగు సలహా, సూచనలు ఇచ్చి అవసరముగు చికిత్సలు నిర్వహిస్తాం. పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నటువంటి కార్యక్రమాలన్నీ సద్వినియోగం చేసుకోవాలని కోరుతున్నాం.

భక్తి



పెన్‌గంగా మహా జాతర ముఖచిత్రం



భక్తులతో కిటకిటలాడుతున్న పూసాయి ఎల్లమ్మ ఆలయం



పిండి వంటలు, నైవేద్యం వండుతున్న మహిళలు

భక్తులతో పోటెత్తిన పెన్‌గంగా జాతర

● పూసాయి ఎల్లమ్మకు ప్రత్యేక పూజలు ● వివిధ రకాల పిండి వంటలతో నైవేద్యాలు ● మహారాష్ట్ర నుంచి సైతం వచ్చిన భక్తులు

జైనథ్, జనవరి 19(ఆంధ్రజ్యోతి): ఆదిలాబాద్ జిల్లా జైనథ్ మండలంలోని పూసాయి ఎల్లమ్మ, మండల సరిహద్దున గల పెన్‌గంగా మహా జాతర ఆదివారం భక్తులతో పోటెత్తింది. పూసాయి ఎల్లమ్మకు వివిధ పిండి వంటలతో కూడిన నైవేద్యాలతోపాటు ప్రజలు పాడి పంటలతో చల్లంగా ఉండాలని ఎల్లమ్మ రేణుకా మాతకు మేకలు, కోళ్లను బలి ఇచ్చి తమ మొక్కులను తీర్చుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ ఆవరణలో వెలిసిన దుకాణాలో పలు వస్తువులను కొనగోలు చేశారు. భక్తుల రద్దీ పెరగడంతో జైనథ్ మండల ఎస్సై వి.పురుషోత్తం ఆధ్వర్యంలో భారీ పోలీసు బందోబస్తును నిర్వహించారు. అంతేకాకుండా ఈ జాతరకు భారీ ఎత్తున ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాతో పాటు పొరుగు రాష్ట్రమైన మహారాష్ట్ర నుంచి సైతం వేలాది మంది భక్తులు హాజరై తమ మొక్కులను తీర్చుకున్నారు. అదేవిధంగా మండల సరిహద్దున గల పెన్‌గంగా మహా జాతరకు మహిళలు హాజరై పెన్‌గంగామ్మ నైవేద్యాలను సమర్పించి తమ మొక్కులను చెల్లించుకున్నారు.



ఎల్లమ్మ దర్శనానికి బారులు తీరిన భక్తులు



పూసాయి ఎల్లమ్మకు నైవద్యాలను సమర్పిస్తున్న మహిళలు



పెన్‌గంగాలో నైవేద్యాలు సమర్పిస్తున్న మహిళలు



పూసాయి కోనేరులో స్నానాలు చేస్తున్న భక్తులు

తప్పని తిప్పలు!!



పూసాయి వద్ద నేషనల్ హైవేపై నిలిచి వాహనాలు

జాతరలో భక్తుల అవస్థలు!!

జైనథ్: ఆదిలాబాద్ ఉమ్మడి జిల్లాలో అతి పవిత్రంగా జరిగే పూసాయి ఎల్లమ్మ మహాజాతరతో పాటు పొరుగు రాష్ట్రమైన మహారాష్ట్రలో జరిగే పెన్‌గంగా మహా జాతర భక్తులకు మహిళలకు తీవ్ర అసౌకర్యం జరుగుతోంది. పూసాయి పెన్‌గంగా మహాజాతరకు వచ్చే భక్తులు ట్రాఫిక్ భక్తులకు మహిళలకు తీవ్ర అసౌకర్యం జరుగుతోంది. పూసాయి పెన్‌గంగా మహాజాతరకు వచ్చే భక్తులు ట్రాఫిక్ నిబంధనలకు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. దీంతో పాటు పూసాయి ఎల్లమ్మ జాతరలో స్థలం దొరక్క పక్కనే ఉన్న శ్మాశన వాటిక వద్ద బోనం వండి ఎలమ్మతల్లికి నైవేద్యాలను సమర్పించాల్సిన పరిస్థితి నెలకొందని పలువురు మహిళా భక్తులు వాపోయారు. అంతేకాకుండా సుదూర ప్రాంతాల నుంచి వచ్చే భక్తులకు తాగునీరు, రోడ్డు సౌకర్యం కల్పించాల్సి ఉంది.



శ్మశాన వాటిక వద్ద వంటలు చేస్తున్న మహిళలు

నిర్మల్ జిల్లాలో ఆశాజనకంగా శనగ పంట

● జిల్లావ్యాప్తంగా దాదాపు 55 వేల ఎకరాల్లో సాగు ● సంరక్షణ చర్యలు పాటిస్తే అధిక దిగుబడి ● మార్కెట్‌లో శనగ ఉత్పత్తులకు డిమాండ్ ● హర్షం వ్యక్తం చేస్తున్న రైతులు

ముథోల్, జనవరి 19(ఆంధ్రజ్యోతి): నల్లరేగడి భూములు అధికంగా ఉన్న నిర్మల్ జిల్లాలోని పలు మండలాల్లో యాసంగిలో శనగ పంటను ఎక్కువగా సాగు చేస్తున్నారు. యాసంగి ఆరుతడి పంటల్లో ప్రధానమైన శనగను జిల్లాలోని పలు మండలాల్లో అధికంగా ఈ పంటను పండిస్తున్నారు. మార్కెట్‌లో శనగ ఉత్పత్తులకు డిమాండ్ ఉండడంతో పాటు తక్కువ పెట్టుబడి, నీటి వనరులు లేకున్నా పండుతుండడంతో చాలా మంది రైతులు శనగ వైపు దృష్టి సారించారు. వానాకాలంలో సాగు చేసిన సోయా, మొక్కజొన్న, వరి, మినుము, పెసర వంటి పంటలు కోసిన వెంటనే, తడిగా ఉన్న వ్యవసాయ భూముల్లో రైతులు శనగ విత్తనాలను వేశారు. ఈ సంవత్సరం జిల్లాలో దాదాపు 55 వేల ఎకరాల్లో శనగ పంటను సాగు చేస్తున్నారు. శనగ వేసిన తర్వాత భూమిలో తడి ఉంటే చాలు విత్తనం మొలకెత్తుతుంది. అనంతరం వాతావరణంలో ఉండే మంచు, నీటి బిందువులను గ్రహించి పంట ఏపుగా పెరుగుతుంది. యాసంగిలో సాగు చేయడం సులువుగా ఉండడంతో పాటు ఈ ఏడాది అనుకున్న విధంగా వర్షాలు కురవడంతో చాలా మంది రైతులు శనగ పండించారు. జిల్లాలో నల్లరేగడి భూములు అధికంగా ఉన్న మండలాల్లో యాసంగిలో శనగ పంట సాగు విస్తీర్ణం పెరిగింది.

55 వేల ఎకరాల్లో శనగ సాగు

నిర్మల్ జిల్లాలో ఈ సంవత్సరం 55 వేల ఎకరాల్లో 17 వేల రైతులు శనగ పంటను సాగు చేస్తున్నారు. జిల్లాలో చాలా మంది రైతులు వానకాలంలో సాగు చేసిన పంట కోతలు కోయగానే యాసంగిలో శనగ పంటను సాగు చేశారు. శనగ పంట సాగుకు భూములు అనుకూలంగా మారాయి. దీంతో నల్లరేగడి భూములు అధికంగా ఉన్న ముథోల్, బాసర, తానూర్, కుభీర్, భైంసా, లోకేశ్వరం, కుంటాల, సారంగాపూర్, మామడ రైతులు శనగ పంటను సాగు చేస్తున్నారు.

మార్కెట్‌లో మంచి డిమాండ్

శనగ పంటకు మార్కెట్‌లో మంచి డిమాండ్ ఉంది. శనగలతో పాటు మార్కెట్‌లో శనగ పప్పు, శనగ పిండి గిరాకీ బాగుంది. దీంతో రైతులు పండించిన శనగ మంచి ధర పలుకుతుంది. శనగ ఉత్పత్తులకు మంచి డిమాండ్ ఉండడంతో చాలా మంది రైతులు యాసంగిలో సాగు చేసేందుకు ఆసక్తి చూపారు.

కృషి



● ముథోల్‌లో సాగవుతున్న శనగ పంట

రైతన్నల హర్షం

ఈ సంవత్సరం అనుకున్న విధంగా వర్షాలు కురియడంతో పాటు నల్లరేగడి భూముల్లో నీటిని నిలుపుకునే సామర్థ్యం ఎక్కువగా ఉండడంతో శనగ పంట ప్రస్తుతం ఏపుగా పెరిగి రిబ్బలు కట్టి, పూత, కాత దశలో ఉంది. శనగ పంటకు వాతావరణం అనుకూలించడంతో రైతులు సంతోషపడుతున్నారు. ప్రస్తుతం సాగు భూముల్లో సరైన తేమ ఉండడంతో శనగ పంట ఏపుగా పెరుగుతుందని, గత సంవత్సరం కంటే ఈ సంవత్సరం అధిక దిగుబడులు వస్తాయని రైతులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

పంట పూత, కాతతో బాగుంది : గట్టుపల్లి రాజశేఖర్, రైతు, చించాల

నా పంట చేనులోఈ సంవత్సరం నాలుగు ఎకరాల్లో శనగ పంట వేశాను. భూమిలో పదును ఉంది. శనగ చెట్లు ఏపుగా పెరిగి పూత, కాత దశలో ఉన్నాయి. మంచి లాభాలు వస్తాయనే నమ్మకం ఉంది.

సంరక్షణ చర్యలు చేపట్టాలి : వినయ్ బాబు, ఏడీఏ, ముథోల్

రైతులు సాగు చేస్తున్న శనగ పంటకు సరైన సమయంలో సంరక్షణ చర్యలు తీసుకుంటే అధిక దిగుబడులు వస్తాయి. ప్రస్తుతం శనగ పంట ఏపుగా పెరిగి పూత, కాత దశలో ఉంది. శనగ పంటపై ఎక్కువగా శనగ పచ్చ పురుగు ఆశించకుండా ఉండేందుకు మొదటి దశలో వేప నూనె 5 ఎంఎల్ లీటరు నీటిలో కలిపి పిచికారి చేయాలి. ఈ శనగ పచ్చ పురుగు ఆశించినట్లయితే లీటరు నీటిలో 2.5 ఎంఎల్ క్లోరోఫైరీపాస్ కలిపి పిచికారి చేయాలి. వ్యవసాయ అధికారుల సూచనలు, సలహాలు పాటిస్తూ సంరక్షణ చర్యలు తీసుకుంటే శనగ పంటలో అధిక దిగుబడులు వస్తాయి.

జర దేఖో!!



రోడ్డుపై కేజ్‌వీల్స్‌తో వెలుతున్న ట్రాక్టర్

రోడ్లపై యథేచ్ఛగా తిరుగుతున్న కేజ్‌వీల్ ట్రాక్టర్లు

● ధ్వంసమవుతున్న రోడ్లు ● పట్టించుకోని అధికారులు

భైంసా, జనవరి 19(ఆంధ్రజ్యోతి): తారు రోడ్లపై యదేచ్ఛగా కేజ్ విల్స్ (దమ్ము చక్రాలు)తో కూడిన ట్రాక్టర్లు నడవడంతో రోడ్లు దెబ్బ తింటున్నా.. సంబంధిత శాఖల అధికారులు పట్టించుకోవడం పలువురు ఆరోపిస్తున్నారు. రూ. లక్షలు వెచ్చించి ప్రభుత్వం రోడ్లు వేసినప్పటికి సంబంధిత అధికారుల నిర్లక్ష్యం కారణంగా రోడ్లపై కేజ్‌విల్స్‌తో కూడిన ట్రాక్టర్ వాహనాలు నడిపి రోడ్లను పాడుచేస్తున్నప్పటికి అధికారులు పట్టించుకోవడం లేదు. నిబంధనల ప్రకారం ఒకవేళ కేజ్‌వీల్ రోడ్డుపై నుంచి వెళ్లాలంటే దమ్ము చక్రాలకు రబ్బరు తొడుగులు బిగించి పంట పొలాలకు తీసుకెళ్లాలి. లేదా దమ్ము చక్రాలను పొలం వద్దనే బిగించి పనులు చేసుకోవాలి. కాని ట్రాక్టర్ యజమానులు రోడ్లపై కేజ్‌విల్ తీసుకపోవడంతో రోడ్లు చెడిపోతున్నాయి. అంతేకాకుండా రోడ్లపై కేజ్‌విల్ నడపవద్దని నిబంధనలు ఉన్నప్పటికీ సంబంధిత ట్రాక్టర్ యజమానులు నియమనిబంధనలు పాటించడం లేదు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు దృష్టి సారించి తగు చర్యలు చేపట్టాలని పలువురు కోరుతున్నారు.

ఆంధ్రజ్యోతి పరిశీలన



సారంగాపూర్ మండల కేంద్రంలో నిరుపయోగంగా మారిన ప్రభుత్వ భవనం

లక్షలు వెచ్చించారు.. లక్షణంగా వదిలేశారు!

● ఇటు అధికారులు, అటు ప్రజాప్రతినిధుల నిర్లక్ష్యం ● నిరుపయోగంగా మారుతున్న ప్రభుత్వ భవనాలు ● వినియోగంలోకి తేవాలని కోరుతున్న స్థానికులు

సారంగాపూర్, జనవరి 19(ఆంధ్రజ్యోతి): అధికారుల నిర్లక్ష్యంతో ప్రభుత్వ భవనాలు ఎందుకు పనికి రాకుండా పోతున్నాయి. ప్రభుత్వ ఆస్తుల పరిరక్షణ వినియోగంలో ఇటు అధికారులు, అటు ప్రజాప్రతినిధుల నిర్లక్ష్యం విమర్శలకు తావిస్తోంది. ఇందుకు సారంగాపూర్ మండల కేంద్రంలో గత ప్రభుత్వం హయాంలో ఇరిగేషన్ భవనం, ఇందిరమ్మ నమూనా భవనంతో పాటు ఇతర భవనాలు నిర్మించారు. ఈ భవనాలలో విధులను నిర్వహించారు. అంతేకాకుండా ఈ భవనాలు నిరుపయోగంగా ఉండడంతో ఏపుగా పెరిగిన పిచ్చి మొక్కలతో దర్శనమిస్తున్నాయి.

అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా..

నిరుపయోగంగా ఉన్నటువంటి భవనాల సంబంధిత శాఖల అధికారులు కన్నెత్తి కూడా చూడకపోవడంతో భవనాల తలుపులు చోరీకి గురయ్యాయని స్థానికులు పేర్కొంటున్నారు. రాత్రి సమయంలో అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మారాయని అంటున్నారు. ఇప్పటికైనా ఈ విషయమై స్థానిక ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు ఈ భవనాలపై దృష్టిసారించి భవనాలను వినియోగంలోకి తీసుకువచ్చి భవనాలలో సంబంధిత కార్యాలయాలను ఏర్పాటు చేయాల్సింది ఎంతైనా ఉందంటున్నారు.

వినియోగంలోకి తేవాలి : గంగన్న, స్థానికుడు



సారంగాపూర్ మండల కేంద్రంలో నిరుపయోగంగా ఉన్నటువంటి భవనాలకు మరమ్మతులు చేసి వినియోగంలోకి తేవాలి. ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు చొరవ తీసుకోవాలి. భవనాలను నిరుపయోగంగా వదిలేస్తే అన్యాక్రాంతమయ్యే ప్రమాదం ఉంది.

అధికారుల దృష్టికి తీసుకెళ్తాం : భీమ లింగం



మండల కేంద్రంలో నిరుపయోగంగా ఉన్నటువంటి భవనాలను వినియోగంలోకి తీసుకువచ్చేలా సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి ప్రభుత్వ భవనాలలో సంబంధిత కార్యకలాపాలు కొనసాగేలా చర్యలు తీసుకునేందుకు అధికారులను వేడుకుంటాం.



సాగుకు సానుకూలత!

- రైతులకు మేలు చేకూర్చే విధంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాలు
- గత ఏడాది సన్నరకం ధాన్యానికి రాష్ట్ర ప్రభుత్వం బోనస్ చెల్లింపు
- తాజాగా నిజామాబాద్ కేంద్రంగా జాతీయ పసుపు బోర్డు ఏర్పాటు చేసిన కేంద్రం
- కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయాలతో జిల్లాలో సిరులు కురిపించనున్న వ్యవసాయం
- పండించిన పంటకు నిర్ణీత ధర లభిస్తే రైతులకు చేకూరనున్న మరింత లబ్ధి
- సన్నరకానికి బోనస్ చెల్లింపుతో అన్నదాతల్లో ఆనందం
- పసుపు బోర్డు ఏర్పాటుతో రైతుల్లో ఉత్సాహం



ఖానాపూర్, జనవరి 19 (ఆంధ్రజ్యోతి): ఇన్నాళ్లూ రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర రాక.. పెట్టుబడి ఖర్చులు సైతం చేతికందక వ్యవసాయం చేయడం దండగ అని భావించిన రోజుల నుంచి క్రమేపి పరిస్థితుల్లో మార్పులు చోటుచేసుకుంటున్నాయి. పంటల సాగుకు సానుకూలంగా.. రైతులకు అండగా నిలిచేలా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంక్షేమ పథకాలను రూపొందిస్తున్నాయి. ఇందులో భాగంగా గత ఏడాది రాష్ట్ర ప్రభుత్వం సన్న రకం ధాన్యానికి బోనస్ ప్రకటించింది. దీంతో సన్నరకం వరి సాగు చేసే అన్నదాతల్లో హర్షాతిరేకాలు వ్యక్తమయ్యాయి. తాజాగా కేంద్ర ప్రభుత్వం సైతం రాష్ట్రంలో పండించే పసుపు పంటకు మద్దతుగా నిలిచింది. ఎన్నో ఏళ్ల తరబడిగా ఈ ప్రాంత ప్రజలు ఎదురుచూస్తున్న జాతీయ పసుపు బోర్డును ఏర్పాటు చేసింది. ఇలా ప్రభుత్వాలు తీసుకుంటున్న విప్లవాత్మక నిర్ణయాలతో రాబోయే సీజన్ రైతన్న ఇంట సిరులు కురిపించనుందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

రైతులకు అండగా పలు పథకాలు

రైతులకు అండగా నిలిచేందుకు ప్రభుత్వం కొంత కాలంగా విప్లవాత్మక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నాయి. రైతు రుణమాఫీ, సన్నరకాల ధాన్యానికి బోనస్, తాజాగా రైతు భరోసా, ఆత్మీయ భరోసా పథకాలపై ప్రభుత్వం దృష్టి సారించడంతో ఇటు రైతులతో పాటు అటు రైతు కూలీలు సైతం ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. అలాగే పసుపు పంటకు మద్దతు ప్రకటిస్తూ కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం పట్ల జిల్లా రైతాంగం సైతం హర్షం వ్యక్తం చేస్తోంది. జిల్లాలో ప్రధానంగా పసుపు, వరి, పత్తి, మొక్కజొన్న లాంటి పంటలను సాగు చేస్తారు.

పెరగనున్న సన్నరకం ధాన్యం సాగు

ఎస్సారెస్పీ నుంచి వచ్చే సరస్వతి కెనాల్, మరో వైపు స్వర్ణ, గడ్డెన్న వాగు, కడెం ప్రాజెక్టులే కాకుండా అతి పురాతనమైన ఆనకట్ట అయినటువంటి సదర్మాట్ లాంటి పుష్కలమూన నీటివనరులకు కేంద్ర బిందువుగా ఉన్న నిర్మల్ జిల్లాలో గత వాన కాలం సీజన్ వరకు నిర్మల్ జిల్లాలో అత్యధికంగా పండించే పంటల్లో దొడ్డు రకం ధాన్యం ముందు వరుసలో నిలిచేంది. కానీ రాష్ట్ర ప్రభుత్వం సన్నరకం ధాన్యం వెంబడి క్వింటాల్‌కు రూ.500 బోనస్‌ను ప్రకటించింది. ఈ నేపథ్యంలో జిల్లాలో రానున్న రోజుల్లో సన్నరకం ధాన్యం సాగు పెరగనుంది.

పసుపు బోర్డు ఏర్పాటుతో జిల్లా రైతుల్లో ఉత్సాహం

నిజామాబాద్ కేంద్రంగా కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన జాతీయ పసుపు బోర్డుతో నిర్మల్ జిల్లా రైతుల్లో కొత్త ఉత్సాహం కనిపిస్తోంది. జిల్లాలో ప్రధానంగా సాగు చేసే పంటల్లో ఒకటైన పసుపునకు ఈ పసుపు బోర్డు ఏర్పాటుతో నిర్ణీత మద్దతు ధర దక్కుతుందని రైతులు సంతోషపడుతున్నారు. జిల్లాలో పలు మండలాల్లో ప్రధానంగా పండే పసుపు పంటకు అనాదిగా మార్కెటింగ్ ప్రధాన సమస్యగా నిలిచేది. ఆరుగాలం శ్రమించి రైతన్న పండించిన పసుపు పంటను విక్రయించుకునేందుకు జిల్లాలో సరైన మార్కెట్ లేదు. పండించిన పంటను పక్క రాష్ట్రమైన మహారాష్ట్ర ప్రాంతంలోని సాంగ్లి, నాండేడ్ లాంటి ప్రాంతాలకు తరలించేవారు. అక్కడి మార్కెట్‌లో వ్యాపారులు ఏ రోజుకారోజు నిర్ణయించిన ధరలకే పసుపును విక్రయించాల్సిన పరిస్థితి ఉండేది. ప్రస్తుతం పసుపు బోర్డు ఏర్పాటుతో మార్కెటింగ్ విషయంలో తిప్పలు తప్పినట్లయిందని రైతాంగం భావిస్తోంది. పసుపు బోర్డు ఏర్పాటు చేయడంతో పసుపు అనుబంధ పరిశ్రమలు సైతం ఏర్పాటు అవుతాయని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. పసుపును నిల్వ ఉంచుకునేందుకు కోల్డ్ స్టోరేజ్ కేంద్రాలు సైతం అందుబాటులోకి వస్తాయని భావిస్తున్నారు. పసుపు ప్రాసెసింగ్ యూనిట్స్‌లు ఏర్పాటు చేసి రైతులకు అండగా నిలిచేలా పసుపు బోర్డు పని చేస్తుందని జిల్లా రైతాంగం ఆశాభావం వ్యక్తం చేస్తోంది. ఇన్నాళ్లు పసుపు విత్తనం సేకరణలో సైతం ఇబ్బందులు పడ్డ రైతన్నకు నాణ్యమైన వంగడాలు అందుబాటులోకి తెచ్చేలా పరిశోధనలు జరుగుతాయని భావిస్తున్నారు. అన్నిటికీమించి పసుపు బోర్డు ఏర్పాటుతో పసుపు మార్కెటింగ్ సౌకర్యాలు వృద్ధి చెందుతాయని రైతన్నలు సంతోషపడుతున్నారు. పసుపు సాగులో ఆధునిక పద్ధతులు, యాంత్రీకరణ వైపు అన్నదాతల అడుగులు పడతాయని భావిస్తున్నారు. పసుపు సాగు ప్రో త్సాహానికి రాయితీలను సైతం కల్పిస్తారని రైతులు ఉత్సాహంగా వేచి చూ స్తున్నారు. ఏళ్ల తరబడిగా పసుపు బోర్డు కోసం దేశంలో ఇతర రాష్ట్రాలతో పాటు ప్ర ధానంగా రాష్ట్ర రైతాంగం ఎదురు చూసింది. మొత్తానికి పసుపు రైతుల సమస్యల పరిష్కారానికి ఈ పసుపు బోర్డు సరైన వేదికగా నిలువనుందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

నిర్ణీత ధర లేక ఇన్నాళ్లూ ఇబ్బంది పడ్డాం..

: రవీందర్ రెడ్డి, యువరైతు, రాజుర



పసుపు పంటకు ఇన్నాళ్ల నిర్ణీత ధర లేక తీవ్రంగా ఇబ్బందులు పడ్డాం. నా చిన్నతనంలో మా నాన్న వ్యవసాయం చేసినప్పుడు ఏ ధరకైతే పసుపును విక్రయించామో.. గత ఏడాది సైతం తిరిగి రూ.4500 క్వింటాలు చొప్పున పసుపును అమ్ముకోవాల్సిన పరిస్థితి వచ్చింది. పసుపు బోర్డు ఏర్పాటుతో సమస్యకు పరిష్కారం లభిస్తుందని భావిస్తున్నాం.

బాలుడి హత్యకేసులో నిందితుడి అరెస్టు

- 24 గంటల్లో కేసును ఛేదించిన నిర్మల్ పోలీసులు



నిర్మల్‌లో వివరాలను వెల్లడిస్తున్న ఏఎస్పీ రాజేష్ మీనా

నిర్మల్ రూరల్, జనవరి 19 (ఆంధ్రజ్యోతి) : నిర్మల్ రూరల్ పరిధిలోని చిట్యాలలో శనివారం కలకలం సృష్టించిన 14 ఏళ్ల బాలుడి హత్య కేసును పోలీసులు 24 గంటల్లో ఛేదించారు. ఈ మేరకు నిర్మల్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఏఎస్పీ రాజేష్ మీనా వివరాలను వెల్లడించారు. ఆయన తెలిపిన కథనం ప్రకారం... చిట్యాల గ్రామానికి చెందిన రాజమణి తన 14 ఏళ్ల కుమారుడిని ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు బండరాయితో కొట్టి చంపేశారని రోదిస్తూ ఈ నెల 18వ తేదీన నిర్మల్ రూరల్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. ఈమె ఫిర్యాదు మేరకు వివరాలను సేకరించిన స్థానిక ఎస్సై లింబాద్రి కేసు తాలూకు వివరాలను ఏఎస్పీ రాజేష్ మీనా దృష్టికి తీసుకెళ్లారు. హత్యకేసులో తమ వద్ద ఉన్న సమాచారాన్ని జిల్లా ఎస్పీ జానకి షర్మిలకు తెలిపిన ఏఎస్పీ రాజేష్ మీనా కేసు విచారణను వేగవంతం చేశారు. హత్య జరిగిన ప్రదేశాన్ని జిల్లా ఎస్పీ జానకి షర్మిల పరిశీలించి క్లూస్ టీం, డాగ్ స్క్వాడ్, సీసీఎస్‌తో పాటు నాలుగు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి ఏఎస్పీ రాజేష్ మీనా ఆధ్వర్యంలో విచారణ కొనసాగించారు. విచారణ కొనసాగుతున్న సమయంలో అదే గ్రామానికి చెందిన తోకల రాజేశ్వర్ అనే వ్యక్తిపై అనుమానం రావడంతో అతడిని అదుపులోకి తీసుకొని పోలీసులు విచారించారు. ఈ విచారణలో రాజేశ్వర్ అనే వ్యక్తికి హోమోసెక్స్ అల వాటు ఉండటంతో తన కామ వాంఛ తీర్చుకోవడం కోసం 14 ఏళ్ల బాలుడిపై అత్యాచారానికి పాల్పడ్డట్లు తెలిసింది. ఈ విషయం ఎవరికైనా తెలిస్తే తన పరువు పోతుందని భావించిన రాజే శ్వర్ మత్తులో ఆ బాలుడిని బండ రాయితో కొట్టి అత్యంత దారుణంగా హత్య చేసినట్లు పోలీసుల ఎదుట ఒప్పుకున్నట్లు ఏఎస్పీ రాజేష్ మీనా వెల్లడించారు. దీంతో నిందితుడిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఆయన పేర్కొన్నారు. నిర్మల్ జిల్లాలో సంచలనం సృష్టించిన ఈ హత్య కేసును 24 గంటల్లో ఛేదించేందుకు శ్రమించిన అదనపు ఎస్పీ ఉపేందర్ రెడ్డి, ఏఎస్పీ రాజేష్ మీనా, ఇన్‌స్పెక్టర్ రామకృష్ణ, సీసీఎస్ ఇన్‌స్పెక్టర్ కృష్ణ, ఎస్సైలు లింబాద్రి, సందీప్, సాయికిరణ్‌లతో పాటు డాగ్ స్క్వాడ్ సిబ్బందిని జిల్లా ఎస్పీ జానకి షర్మిల అభినందించారు.

ఆర్యవైశ్యులు అన్ని రంగాల్లో ఎదగాలి

- తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షుడు అమరవాది లక్ష్మీనారాయణ



పాల్గొన్న ఆర్యవైశ్య ప్రతినిధుల బృందం

భైంసా, జనవరి 19 (ఆంధ్రజ్యోతి): ప్రణాళికబద్ధమైన విధానాల ద్వారా ఆర్యవైశ్యులు వర్తక, వ్యాపార, వాణిజ్య రంగాలతో పాటు అన్ని రంగాల్లోనూ అగ్రగాములుగా ఎదగాలని తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు అమరవాది లక్ష్మీ నారాయణ ఆకాంక్షించారు. ఆదివారం భైంసాలోని ఎస్ఆర్ గార్డెన్స్‌లో జరిగిన నిర్మల్ జిల్లా ఆర్యవైశ్య మహాసభ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. ఆర్యవైశ్యులంటే కేవలం వ్యాపార రంగంలోనే రాణిస్తారనే ధోరణిని విడనాడే రీతిలో విద్య, ఉద్యోగ, ఉపాధి, రాజకీయ, సమాజ సేవ రంగాల్లోనూ రాణించే దిశలో ముందుకు సాగాలన్నారు. మంచిర్యాల్ జిల్లా లక్షెట్టిపేట మున్సిపల్ ఛైర్మెన్ నలమాను కాంతయ్య మాట్లాడుతూ కార్యవర్గ ప్రతినిధులు ఆదర్శవంతమైన పనితీరుతో జిల్లా ఆర్యవైశ్య సంఘాన్ని రాష్ట్రంలో మార్గదర్శకంగా తీర్చిదిద్దాలని ఆకాంక్షించారు. నిర్మల్ జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి, కోశాధికారిగా ప్రమాణ స్వీకారం చేసి బాధ్యతలు చేపట్టిన విలాస్ గాదేవార్, గుజ్జల్‌వార్ సాయినాథ్, దర్బార్ శ్రీశైలం, పీఆర్వో శివకుమార్ బచ్చువార్‌లు మాట్లాడుతూ మార్గదర్శకమైన రీతిలో ఆర్యవైశ్యుల సంక్షేమానికి, మహాసభ పటిష్టతకు ఆదర్శప్రాయంగా పాటుపడుతామని వెల్లడించారు. ప్రమాణ స్వీకారోత్సవాన్ని పురస్కరించుకొని నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అహూతులను విశేషంగా అలరించాయి. ఈ సందర్భంగా నిర్మల్ జిల్లా ఆర్యవైశ్య మహాసభ నూతన కార్యవర్గ ప్రతినిధులు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి తరలి వచ్చిన ఆర్యవైశ్యులు ఘనంగా సన్మానించి జ్ఞాపికలు బహూకరించారు.

అంకితభావంతో పనిచేయండి

- జిల్లా విద్యాశాఖ అధికారి రామారావు

నిర్మల్‌అర్బన్, జనవరి 19 (ఆంధ్రజ్యోతి) : జిల్లాలోని ఉపాధ్యాయులు అందరూ అంకిత భావంతో పని చేసినప్పుడే ఫలితాల్లో ప్రథమస్థానంలో ఉంటుందని జిల్లా విద్యాశాఖ అధికారి రామారావు అన్నారు. ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయసంఘం ఆధ్వర్యంలో క్యాలెండర్‌ను కలెక్టరేట్‌లో ఆదివారం ఆయన విడుదల చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... జిల్లాలోని ఉపాధ్యాయులందరూ సమయపాలన పాటించాలని పిలుపునిచ్చారు. నిబంధ నలకు విరుద్ధంగా నడుచుకునే ఉపాధ్యాయుల పట్ల కఠినంగా వ్యవహరించడం జరుగుతుందన్నారు. అంద రూ విద్యా చట్టం ప్రకారం నడుచుకొని పాఠశాలల అభి వృద్ధికి తోడ్పడాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయ సంఘం క్యాలెండర్‌ల ఆవిష్క రణ ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయ సంఘం నిర్మల్ జిల్లా శాఖ సంబంధించిన క్యాలెండర్లు, స్టిక్కర్లను విడుదల చేశారు. కార్యక్రమంలో ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యయ సంఘం తెలంగా ణ రాష్ట్ర శాఖ అధ్యక్షులు యాదవ వెంకటరావు, జిల్లా అధ్యక్షుడు భూక్యా రాజేష్ నాయక్, ప్రధాన కార్యదర్శి క్రాంతికుమార్, జిల్లా కార్యవర్గ సభ్యులు గుగ్లావత్ రవీం దర్, సాయన్న, మాలావత్ నెహ్రూ, సుభాష్, రాము నాయక్, తదితరులు పాల్గొన్నారు.



క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న జిల్లా విద్యాశాఖాధికారి

క్రీడలతో మానసిక ఉత్సాహం

నిర్మల్‌అర్బన్, జనవరి 19 (ఆంధ్రజ్యోతి) : నిర్మల్ పట్టణంలోని సాధం గంగారాం, కోర్తికంటి వంశీకృష్ణ జ్ఞాపకార్థం కౌన్సిలర్ సాధం స్వప్న అరవింద్ ఆధ్వర్యంలో ఆదివారం పట్టణంలోని మహాలక్ష్మి గ్రౌండ్‌లో క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించారు. ఈ టోర్నమెంట్‌లో 5 టీమ్‌లు పాల్గొన్నాయి. ఈ టోర్నమెంట్ ఫైనల్‌లో సావర్కర్ టీమ్‌పై గాడ్సే టీమ్ ఘనవిజయం సాధించినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ... క్రీడలతో శారీరక దృఢత్వం పెరగడమే కాకుండా మానసిక ఆరోగ్యం చేకూరుతుందన్నారు. అంతేకాకుండా యువకుల మధ్య ఐక్యత, సమన్వయం అలవడుతాయని తెలిపారు. కార్యక్రమంలో యువకులు, క్రీడాకారులు, కాలనీ వాసులు పాల్గొన్నారు.

ఘనంగా బోనాల పండుగ



అమ్మవారికి బోనాలు సమర్పిస్తున్న గ్రామస్తులు

తానూర్, జనవరి 19 (ఆంధ్రజ్యోతి) : మండలంలో ఆదివారం బేంబర్ గ్రామంలో గ్రామ దేవత పోచమ్మ తల్లి మహాలక్ష్మి అమ్మవారి వార్షికోత్సవ బోనాల పండగ ఘనంగా జరిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది. ఎటుచూసినా భక్తజనంతో ఆధ్యాత్మిక భావం వెల్లివిరిసింది. గ్రామంలోని ప్రజలు, ఆడపడుచులు, పిల్లలు, పెద్దలు, యువకులు సైతం పెద్దసంఖ్యలో హాజరై బోనాలతో, మంగళహారతులతో భాజాభజంత్రీలతో గ్రామదేవత ఆలయం పోచమ్మ మందిరం, మహాలక్ష్మి అమ్మవారి మందిరం పోతరాజుల విగ్రహాలకు బోనాలు సమర్పించి ప్రత్యేకపూజలు నిర్వహించి తమ గ్రామానికి ఎటువంటి కష్టాలు కలగకుండా గ్రామంలోని ప్రజలు సుఖసంతోషాలు, సిరి సంపదలతో క్షేమంగా ఉండాలని మొక్కులు తీర్చుకున్నారు. అదేవిధంగా తానూర్ మండలకేంద్రంలో ఆదివారం ఊరపండుగ ఘనంగా జరిగింది. ప్రతీ ఏటా మాదిరిగానే ఈ ఏడు ఊరపండుగ భక్తిశ్రద్దలతో నిర్వహించారు. ఇండ్లలో మహిళలు ప్రత్యేకంగా బోనాలను తయారుచేసుకొని ఆలయాలకు వెళ్ళారు. శోభయాత్రగా వెళ్ళిన మహిళలు మహాలక్ష్మీ, పోచమ్మ ఆలయాల్లో అమ్మవార్లకు బోనాలను సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. ఊరపండుగ కావడంతో ఇక్కడి ప్రజలు తమ బంధువులు, ఆడపడుచులకు ఆహ్వానం పలికారు. కుటుంబాల్లో బంధువులతో సందడి వాతావరణం కనిపించింది. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, గ్రామపెద్దలు, గ్రామప్రజలు చిన్నారులు, మహిళలున్నారు.

స్పోర్ట్స్ కిట్స్ అందజేసిన మాజీ ఎమ్మెల్యే విఠల్ రెడ్డి

భైంసా రూరల్, జనవరి 19 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని దేగాం గ్రామంలో ఆదివారం తన నివాసంలో ఇంటర్నేషనల్ కిక్ బాక్సింగ్‌లో సెలక్ట్ అయిన దివ్యకు సుంక్లీ గ్రామానికి చెందిన గజానంద్ పాటిల్ మాజీ శాసన సభ్యులు జి. విఠల్ రెడ్డి చేతుల మీదుగా స్పోర్ట్స్ కిట్స్‌ను వారి కుటుంబ సభ్యుల సమక్షంలో అందించారు. కుటుంబీకులు ఆయనకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో దేగాం మాజీ సర్పంచ్ సాయినాథ్, వీడీసీ చైర్మన్ లింగన్న, సాయిలు, తదితరులు పాల్గొన్నారు.



స్పోర్ట్స్ కిట్స్‌ను అందజేస్తున్న మాజీ ఎమ్మెల్యే విఠల్ రెడ్డి

సర్వేను పకడ్బందీగా నిర్వహించాలి

- జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్



కాన్ఫరెన్స్‌లో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్

నిర్మల్ అర్బన్, జనవరి 19 (ఆంధ్రజ్యోతి) : ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేయనున్న నూతన పథకాల లబ్ధిదారుల గుర్తింపు సర్వేను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. ఆదివారం కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుంచి నూతన పథకాల లబ్ధిదారుల ఎంపిక సర్వే, గ్రామ, వార్డు సభలు, పథకాల అమలుపై అదనపు కలెక్టర్లు ఫైజాన్ అహ్మద్, కిషోర్‌కుమార్‌లతో కలిసి కలెక్టర్ మండల స్థాయి అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... ప్రభుత్వం నూతనంగా అమలు చేయనున్న రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త ఆహారభద్రత కార్డులు (రేషన్ కార్డులు), ఇందిరమ్మ ఇళ్ల పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికీ అందించాలని సూచించారు. వీడియో కాన్ఫరెన్స్‌లో డీసీఎస్‌వో కిరణ్ కుమార్, జిల్లా వ్యవసాయ అధికారి అంజి ప్రసాద్, డీఆర్డీవో విజయలక్ష్మి, మండలాల తహసీల్దార్లు, ఎంపీడీవోలు, ఎంపీవోలు, వ్యవసాయ అధికారులు, ఇతర అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

కడెంలో సర్వే పరిశీలన



సర్వేను పరిశీలిస్తున్న జిల్లా అదనపు కలెక్టర్ కిషోర్‌కుమార్

ఖానాపూర్ : తెలంగాణ ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టనున్న పథకాల అర్హుల గుర్తింపుసర్వేను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా అదనపు కలెక్టర్ కిషోర్‌కుమార్ అధికారులను ఆదేశించారు. ఆదివారం కడెం మండలంలోని పలు గ్రామాల్లో నిర్వహిస్తున్న సర్వే తీరును ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా కడెం మండలంలోని పెద్దూర్ గ్రామ పరిధిలోని 69, 70, 71 సర్వే నెంబర్లలో సాగుకు యోగ్యం కానీ 87 ఎకరాలను గుర్తించి రైతుబంధు పథకం నిలిపివేస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ సర్వేకు ఎటువంటి తప్పిదాలకు తావు లేకుండా పూర్తి చేయాలని సిబ్బందికి సూచించారు. నూతన ఆహార భద్రత కార్డుల లబ్ధిదారుల ఎంపిక సర్వేలను సైతం ఆయన క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అనంతరం లక్ష్మీపూర్ గ్రామంలో రైతు భరోసా, నూతన రేషన్ కార్డు లబ్ధిదారుల ఎంపిక సర్వేను త్వరగా పూర్తి చేయాలని, ఈ నెల 21వ తేదీన గ్రామ ప్రజలతో గ్రామసభ నిర్వహించి ప్రజలతో ప్రభుత్వ పథకాల గురించి చర్చించి వారి సూచనలు, సలహాలు స్వీకరిస్తామన్నారు. ఆయన వెంట స్థానిక తహసీల్దార్ సహా రెవెన్యూ, వ్యవసాయ శాఖ సిబ్బంది ఉన్నారు.

నేడు జరిగే ప్రజావాణి కార్యక్రమం రద్దు

నిర్మల్ అర్బన్, జనవరి 19 (ఆంధ్రజ్యోతి) :సోమవారం నిర్వహించబోయే ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేస్తున్న జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ ఒక ప్రకటనలో తెలిపారు. అధికారులంతా క్షేత్ర స్థాయిలో నూతన పథకాల లబ్ధిదారుల ఎంపిక సర్వేలో ఉన్నందున కలెక్టరేట్‌లో ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. ప్రజలు ఈ విషయాన్ని గమనించి, క్షేత్రస్థాయిలో సర్వే అధికారులకు సహకరించాలని కలెక్టర్ ప్రకటనలో కోరారు.

తమవారిని బెహరాన్ నుంచి తీసుకురావాలని వినతి



కలెక్టర్ కార్యాలయంలో వినతి అందిస్తున్న బాధితురాలు

పెంబి, జనవరి 19 (ఆంధ్రజ్యోతి) : బెహరాన్‌లో ప్రమాదంలో గాయపడి చికిత్సపొందుతున్న లావుడ్యా దినేష్‌ను ఇండియాకు తీసుకురావాలని బాధితులు ఆదివారం కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. పెంబి మండలంలోని పుల్గంపాండ్రి గ్రామానికి చెందిన లావుడ్యా దినేష్ బెహరాన్ దేశంలోని సైప్రాస్ సైబర్కో టాబిట్ జేవీడబ్ల్యూఎల్ఎల్ ఆయిల్ గ్యాస్ శుద్ధి కర్మాగారంలో వెలువడిన విషవాయువుల బారినపడి చికిత్స పొందుతున్నాడు. లావుడ్యా దినేష్ గత రెండు సంవత్సరాల క్రితం బెహరాన్ దేశానికి ఉపాధి కోసం వెళ్లాడు. గత డిసెంబరులో తీవ్రమైన అనారోగ్యానికి గురవడంతో కంపెనీ సలామియా అనే ఆసుపత్రిలో చేర్పించింది. ఆరోగ్యం రోజు రోజుకు ఇబ్బందిగా ఉందనే సమాచారం అందడంతో భయాందోళనకు గురైన భార్య సుమలత తన భర్తను తక్షణం ఇండియా తీసుకురావాలని వినతి పత్రాన్ని అందజేశారు. కలెక్టర్ జిల్లా కార్మిక శాఖ సహాయ కమిషనర్ ఏసీఎల్ ఇప్ప ముత్యం రెడ్డికి తదుపరి చర్యల కోసం సిఫారసు చేశారు. అనంతరం ప్రవాసీ మిత్ర లేబర్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు స్వదేశ్ పరికి పండ్లకు కుటుంబ సభ్యులకు విషయం తెలుపగా తక్షణం బెహరాన్ దేవంలోని రాయబార కార్యాలయానికి విదేశాంగ శాఖ సహాయక కేంద్రం అయిన ప్రవాస భారతీయ సహాయక కేంద్రం పీబీఎస్‌కేకు ఈమెయిల్ ద్వారా సమాచారం అందించారు. ఇండియా తీసుకురావడానికి అక్కడి తెలంగాణ రాష్ట్ర ప్రతినిధి నోముల మురళికి ఫోన్ ద్వారా తెలిపారు. బాధిత కుటుంబసభ్యుల వెంట మాజీ ఎంపీపీ భర్త గోవింద్ నాయక్ తదితరులున్నారు.

గజ్జలమ్మ ఆలయంలో భక్తుల పూజలు

కుంటాల, జనవరి, 19 : (ఆంధ్రజ్యోతి) : మండల కేంద్రం కుంటాల స్థానిక గజ్జలమ్మ ఆలయానికి ఆదివారం భక్తజనం పోటెత్తింది. మండలం నలుమూలల నుంచి భక్తులు అధికసంఖ్యలో ఆలయానికి తరలివచ్చి అమ్మవారికి ప్రీతిపాత్రమైన నైవేద్యాలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. గ్రామానికి చెందిన బిడుదల కృష్ణ దంపతులు అమ్మవారికి మూడుగ్రాములు బంగారు ముక్కు పుడకను చెల్లించారు. ఈ సందర్భం గా ఆలయ నిర్వాహకులు కృష్ణను సన్మానించారు.